## వార్తాప్రభ - పంచాంగం

**మంగళవారము 2-7-2024**
1946 క్రోధి
శ్రీ క్రోధి నామ సంవత్సరం
ఉత్తరాయణం
జ్యేష్ఠ మాసం
కృష్ణ పక్షము, గ్రీష్మ ఋతువు

**మంగళవారము, జూలై 2, 2024**
రాహుకాలం - 15:38 నుండి 17:16 వరకు
యమగండం - 09:03 నుండి 10:42 వరకు
అమృత ఘడియలు - 02:20, జూలై 03 నుండి 03:53, జూలై 03 వరకు
దుర్ముహూర్తం - 08:13 నుండి 09:05 వరకు
తిథి - ఏకాదశి 08:43 వరకు
నక్షత్రం - కృత్తిక 04:39 వరకు



వార్తాప్రభ తెలుగు దినపత్రిక
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
జూలై 1 నుంచి శుభారంభం
క్లాసిఫైడ్స్
మరిన్ని వివరాలకు :
9347993188, 9666568661
● అమ్మకం
● అద్దెకు
● కంప్యూటర్
● ఫర్నీచర్స్
● స్థలం
● ఆటోమొబైల్స్
● కావలెను
● సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా రంగాల్లో తమ జీవిత భాగస్వామి మద్దతు పొందుతారు. ఉద్యోగం, వ్యాపారంలో నైపుణ్యాలను పెంచుకోవాల్సి ఉంటుంది. మీ పెండింగ్ పనులన్నీ పూర్తయ్యే అవకాశం ఉంది.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తమ పనిని పూర్తి సంతృప్తి, శాంతితో చేయాల్సి ఉంటుంది. రాజకీయ రంగంలో చేసే ప్రయత్నాలు విజయం వైపు పయనిస్తాయి. మీరు చేసే ఉద్యోగంలో మంచి స్థానం, ప్రతిష్టను పొందే బలమైన అవకాశం ఉంది.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. లేదంటే మీ విలువైన వస్తువులు చోరీకి గురయ్యే ప్రమాదం ఉంది. మీ కుటుంబ సభ్యుల వ్యాపారంలో స్నేహితుల సలహా మంచిగా ఉపయోగపడుతుంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు ఈరోజు వ్యాపారానికి సంబంధించి ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ఎందుకంటే దీని వల్ల మీకు భవిష్యత్తులో మంచి ప్రయోజనాలు చేకూరే అవకాశం ఉంది. మీ పిల్లల బాధ్యతలు నెరవేరుతాయి.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఉద్యోగంలో సానుకూల ఫలితాలొస్తాయి. వ్యాపారులకు ప్రత్యేక గౌరవం లభిస్తుంది. దీంతో మీ శత్రువులు ఇబ్బందులు ఎదుర్కొంటారు. అయితే మీరు వారి గురించి పట్టించుకోనవసరం లేదు. ఎందుకంటే మీ ధైర్యాన్ని చూసి వారు నాశనం అవుతారు.

**కన్య రాశి వారి ఫలితాలు..**ఈ రాశి వారు ఈరోజు కొన్ని సామాజిక, శుభ కార్యక్రమాల కోసం డబ్బు ఖర్చు చేయొచ్చు. ఇది మీ కీర్తిని పెంచుతుంది. ఉద్యోగ, వ్యాపార రంగంలో మీ నిరంతర ప్రయత్నాల వల్ల విజయం సాధిస్తారు.

**తులా రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబ జీవితంలో కొన్ని శుభవార్తలు వింటారు. ఇది మీ చుట్టూ ఉన్న వాతావరణాన్ని ఆహ్లాదకరంగా ఉంచుతుంది. ఇంట్లోని, కుటుంబ సభ్యులందరిలో ఆనందం పెరుగుతూ కనిపిస్తుంది. తగినంత డబ్బు చేతిలో ఉంటుంది.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఆరోగ్య పరంగా కొంత ఇబ్బందిగా ఉంటుంది. ఈరోజు కొన్ని అంతర్గత రుగ్మతలు మిమ్మల్ని ఇబ్బంది పెట్టొచ్చు. ఆరోగ్యానికి సంబంధించి, మీ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవడం, మంచి వైద్యుని సలహా తీసుకోవాలి.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఆర్థిక పరంగా మెరుగైన ఫలితాలొచ్చే అవకాశం ఉంది. మీ అత్తమామల నుండి కూడా తగినంత డబ్బు పొందొచ్చు. ఈరోజు మీ కుటుంబ వ్యాపారంలో కొంత ఇబ్బంది ఉంటుంది. మరోవైపు డబ్బు విషయంలో జాగ్రత్తగా ఉండాలి.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు తల్లిదండ్రుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మీ కుటుంబ జీవితంలో ఆనందంగా ఉంటుంది. ఆర్థిక పరమైన విషయాల్లో మంచి విజయం సాధించే అవకాశం ఉంది. అయితే వివాదాలకు దూరంగా ఉండాలి.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు అకస్మాత్తుగా కొన్ని వార్తలు విని ప్రయాణం చేయాల్సి రావొచ్చు. కాబట్టి అప్రమత్తంగా ఉండాలి. మీరు ఎవరితోనూ గొడవ పడకండి. ఈరోజు మీ ఆరోగ్యం, ఆనందంలో కొన్ని అడ్డంకులు ఉండొచ్చు. కాబట్టి వాటిని విస్మరించొద్దు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు వైవాహిక జీవితంలో ఎదురయ్యే అడ్డంకులన్నీ తొలగిపోతాయి. ఈరోజు మీ అత్తమామలతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలి. లేకుంటే మీ మధ్య సంబంధం చెడిపోవచ్చు.

## నేను ఒక సూఫీ మత గురువుని నేను



**హనుమాన్ జంక్షన్,జూలై 1 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లో 20 సంవత్సరాల నుండి మెడిటేషన్ మాత్రమే చేయిస్తాను ఇటీవల కొన్ని రోజులుగా నాపై కొంతమంది సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు నాకు కులం లేదు మతం లేదు అనేక ప్రాంతాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి కూడా నా దగ్గరకు వస్తున్నారు నేను ఎటువంటి ఆపరేషన్ చేయను నా దగ్గరకు వచ్చిన వారికి ఒక వాటర్ బాటిల్ నీరు, కొంచెం మట్టి మరియు నేను నమ్ముకున్న దేవుడు తాయత్తు ఇస్తాను తప్ప ఏ ఇతర మందులు ఇవ్వను ఈ నోటి ఆ నోట ఒకరి నుంచి ఒకరికి తెలిసి జనం వస్తున్నారే తప్పితే నేను ఎటువంటి ప్రచారాలు చేయలేదు నేను ఎవరిని రమ్మని అనలేదు వారి ఇష్టం నా దగ్గరకు వస్తే మంచి జరుగుతుంది అని వారి నమ్మకంతో వస్తున్నారు నా మీద అభిమానంతో వస్తున్న వాళ్లని వెళ్లిపొమ్మని నేను అనలేను నాకు దేవుడిచ్చిన శక్తి ఉంది కాబట్టి నేను అందరికీ సహాయం చేస్తున్నాను నేను గత 20 సంవత్సరాలుగా ప్రజలకు మంచే చేస్తున్నాను నా దగ్గరకు వచ్చిన వారికి భోజన సదుపాయము మంచినీటి వసతి కల్పిస్తున్నాను అంతేగాని నేను ఎవరిని మోసం చేయలేదు ఇటువంటి సర్జరీలు చేయటం లేదు 20 సంవత్సరాల నుంచి తెల్లటి కాగితం లాగా నేను ఉన్నాను ఎవరో కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు కానీ ఇలాంటివి నేను పట్టించుకోవలసిన అవసరం లేదు కావాలంటే మీరు ఇక్కడికి వచ్చిన వారిని ఎవరినైనా మీరు విచారణ చేసి కనుక్కోవచ్చు అని మహమ్మద్ అక్బర్ షరీఫ్ సూఫీ విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

## వీరవల్లి గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం





**బాపులపాడు,జూలై 1 (వార్తాప్రభ) :** మండలం వీరవల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమని ముందుగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి గౌరవ ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ కి మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలసౌరి కి గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు గార్ల చిత్రపటానికి పాలాభిషేకం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు లంక సురేంద్రమోహన్ బెనర్జీ, గుండపనేని ఉమవర ప్రసాద్, గ్రామ సర్పంచ్ పిల్ల అనిత, ఉప సర్పంచ్ అజయ్ లంక, ఎంపీటీసీ అమృతపల్లి సూర్యనారాయణ, పాలకవర్గ సభ్యులు పిల్లా రామారావు తమ్మినేని రమణ,గ్రామ ప్రముఖులు కలపాల శ్రీధర్, కలపాల నాని బాబు, మండాది రవీంద్ర రాయి మల్లికార్జునరావు వడ్లపూడి రమేష్, కాకరాల శ్రీధర్, బోయపాటి మధు, ఆరే వెంకటేశ్వరరావు


**CHAITANYA COLLEGE**
Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38
Ph : 040-23734825
Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) INTER in 6 Months (APOSS) (NIOS)
ONE SITTING (for Discontinued)
B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)
Director & Correspondent
**B.V. TRINADH**
MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625


## పండుగగా పెన్షన్ల పంపిణీ



**విజయవాడ రూరల్,జూలై 1 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం జులై 1న రాష్ట్రమంతా పెంచిన 4వేల పెన్షన్ మరియు 3000 రూపాయలు కలిపి మొత్తం రూ .7000 రూపాయలు పెన్షన్ నున్న గ్రామంలో పంపిణీ సోమవారం ఉదయం నుంచే ప్రారంభించారు. వృద్ధాప్య పెన్షను లబ్ధిదారులైన కందులు బేబీ సరోజిని తో పాటు పలువురు లబ్దిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు మండల తెలుగు యువత అధ్యక్షులు గంపా శ్రీనివాస్ యాదవ్, గన్నవరం బీసీ సెల్ నాయకులు కందులు లీలా కృష్ణ యాదవ్, ఢిల్లీ కోటేశ్వరరావు యాదవ్, చల్లా మాల్యాద్రి యాదవ్, కందుల రాము యాదవ్, నల్లూరు ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదల తోడుగా - ఎన్టీఆర్ భరోసా

● సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ● కాకినాడలో పింఛన్ల పంపిణీకి శ్రీకారం



**కాకినాడ,జూలై 1 (వార్తాప్రభ) :** పేద ప్రజల జీవితాలకు భరోసా కల్పించాలని లక్ష్యంతోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పింఛన్ల సొమ్మును పెంచాలనే నిర్ణయం తీసుకున్నారని కాకినాడ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) పేర్కొన్నారు. స్థానిక ఆరో డివిజన్ కొత్త కాకినాడ ప్రాంత సచివాలయ ప్రాంతం నుంచి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే వనమాడి సోమవారం శ్రీకారం చుట్టారు. నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమాడి పింఛన్లను పంపిణీ చేశారు. గతంలో ఉండే రూ.3000 పింఛను రూ.4 వేలకు పెంచడంతోపాటు పెరిగిన పింఛన్ గడచిన 3నెలల బకాయి కలిపి రూ. 7000 చొప్పున పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే దివ్యాంగుల పింఛన్ రూ. 3000 నుంచి రూ.6 వేలకు పెంపుదల చేశామన్నారు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయంతో పేద ప్రజలంతా ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని వనమాడి పేర్కొన్నారు. అర్హత కలిగి ఉండి ఎవరికైనా పింఛన్ అందకపోతే అధైర్య పడవద్దని, ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీ కొంతమంది ప్రభుత్వంపై దుష్ప్రచారం చేశారని విమర్శించారు. లబ్ధిదారుల ఇంటి వద్దకే పింఛన్లను పంపిణీ చేసి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకుందని ఎమ్మెల్యే కొండబాబు పేర్కొన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే. వెంకటరావు మాట్లాడుతూ కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో 30,552 మందికి ఇంటి వద్దకే పింఛన్లను సజావుగా పంపిణీ చేసేలా ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం లోపుగా ఈ ప్రక్రియ చేసేలా సచివాలయ ఉద్యోగులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని కమిషనర్ చెప్పారు. ఎక్కడైనా లబ్ధిదారులు స్థానికంగా అందుబాటులో లేకపోతే మరుసటి రోజు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పేద ప్రజల్లో మనోధైర్యం భరోసా కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం పింఛన్లను పెంపుదల చేసి ఒకటో తేదీ ఉదయాన్నే ఇంటి వద్దకే పంపిణీ చేసేలా ఆదేశాలు ఇచ్చిందని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పింఛన్లను పెంచి ఇచ్చారంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డాపుద్వి చరణ్,టిడిపి నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, సచివాలయ ఉద్యోగులు,టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్



**అమలాపురం,జూలై 1 (వార్తాప్రభ) :** నిరుపేదలకు అండగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ పథకం నిలుస్తోందని జిల్లా కలెక్టరు హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. సోమవారం స్థానిక 29వ వార్డు విద్యుత్ నగర్ నందు ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పింఛన్ల పంపిణీ పండుగ కార్యక్రమం పండగ వాతావరణం లో సోమవారం ఆరంభమైందన్నారు. హవృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు మత్స్యకారులు, చర్మకారులు,డప్పు కళాకారులు, హిజ్రాలు వంటి 11 రకాల లబ్ధిదారుల పింఛను రూ.3000 నుండి రూ. 4000 పెంచి అందించడం జరుగుతో%శీ%దన్నారు దివ్యాంగులకు ఎన్నడూ లేని విధంగా పింఛన్ ను రూ.3000ల నుండి రూ.6000లకు పెంచడం జరిగిందన్నారు.తీవ్రమైన అనారోగ్యాలు తో వీల్చైరు లేదా మం చానికే పరిమితమైన వారికి రూ.5000 నుండి 15 వేలకు పింఛన్లు పెంచి పంపిణీ చేయడం జరిగిందన్నారు కుష్టు వ్యాధి కారణంగా వైకల్యం పొందిన వారికి నెలకు 6000 చొప్పున సామాజిక భద్రత పింఛన్ అందించడం జరుగుతుం దన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక భద్రత పింఛన్లు పంపిణీ కార్యక్రమం ద్వారా సరికొత్త అధ్యాయానికి నాంది పలికిం దన్నారు. జిల్లావ్యాప్తంగా సచివాలయ ఉద్యోగులు పంపిణీ కార్యక్రమాన్ని పండగ వాతావరణం లో నిర్వహించడం జరుగుతో%శీ%దన్నారు. ఇచ్చిన హామీ మేరకు గత ఏప్రిల్, మే, జూన్ బకాయిలు నెలవారీగా వెయ్యి చొప్పున రూ.3000 జూలై నెల పెంచిన పింఛన్ రూ.4000తో కలిపి ఒక్కొక్క లబ్ధిదారులకు రూ.7వేలను అందించడం జరుగుతోందన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక పురపాలక సంఘ అధ్యక్షురాలు రెడ్డి సత్య నాగేంద్రమణి, పురపాలక సంఘ కమిషనర్ ఎస్.మనోహర్ 29వ వార్డు నెంబరు రామకృష్ణ, వార్డు సచివాలయ సిబ్బంది, తదితరులు ఈ సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం, జి.కొండూరు గ్రామంలో అధికారులతో కలిసి సోమవారం లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు
-జి.కొండూరు, జూలై 1 (వార్తాప్రభ) :

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దధాం - కేసలి అప్పారావు





**న్యూ ఢిల్లీ / మంగళగిరి,జూలై 1 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని జిల్లాల జాయింట్ యెక్షన్ ప్లాన్ ద్వారా ప్రభుత్వ సహాయ సహకారాలతో రాష్ట్రం లో అన్ని శాఖల విభాగాల సమన్వయం, భాగస్వామ్యంతో డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు. జాతీయ బాలల హక్కుల కమిషన్ మరియు నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో వారు సంయుక్తంగా నిన్న డిల్లీ విజ్ఞాన భవన్ లో బాలలు మత్తు పదార్థాలు మరియు మారక ద్రవ్యాలు నియంత్రణ చర్యలు గురుంచి మన దేశానికి సంబంధించిన అన్ని రాష్ట్రాల ,కేంద్ర పాలిత ప్రాంతాలు కు సంబంధించి బాలలు తో పనిచేస్తున్న కీలక ముఖ్య శాఖలగు బాలల హక్కుల కమిషన్, పోలీసు శాఖ, విద్యా శాఖ, ఎక్సైజ్ శాఖ,సాంఘిక సంక్షేమశాఖ,పంచాయత్ రాజ్, మున్సిపల్ శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ,ఆరోగ్య శాఖ మొదలగు శాఖలకు సంబంధించి అధికారులు పాల్గొన్నారు. కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి నిత్యానంద రాయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాలల రక్షణ, సంరక్షణ,భద్రత విషయాల్లో పూర్తి స్థాయిలో సేవలు అందించినందుకు జాతీయ స్థాయిలో ఆ యా రాష్ట్రానికి చెందిన ఒక జిల్లా కలెక్టర్ ను ఎంపిక చేసి పురస్కారాలను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో డ్రగ్స్ నియంత్రణ కోసము చేపడుతున్న కార్యక్రమాలును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ షాప్స్ మరియు మద్యం షాపులులో తప్పని సరిగా సీసీ కెమెరాలు తప్పని సరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం డ్రగ్స్ నియంత్రణ కోసము అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు నిపుణులు సహకారంతో చర్యలు తీసుకుంటున్నారని, ఇప్పటికే కొంతమంది రాష్ట్ర మంత్రులుతో కమిటీ వేయడం జరిగిందనీ తెలిపారు. డ్రగ్స్ నియంత్రణ కోసము మరికొన్ని ప్రత్యేక కౌన్సిలింగ్ విదానాలు, పునరావాస కేంద్రాలు , రీ ఎడిక్షన్ కేంద్రాలును ఏర్పాటు తో పాటు పాఠశాలలు, కళాశాలలు ,పునరావాస కేంద్రాలు మరియు వసతి గృహాల్లో మనస్తత్వ వేత్తల నియామకం కోసము ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరడం జరుగుతుంది. అలాగే అన్ని పాఠశాలల్లో పూర్తి స్థాయిలో ప్రహరీ క్లబ్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. డ్రగ్స్ నియంత్రణ కోసము బాలలు మత్తు పదార్థాలు మరియు మారక ద్రవ్యాలకు దూరంగా ఉండటం కోసము, పూర్తి స్థాయిలో నియంత్రణ కోసము బాలల న్యాయ చట్టం ప్రకారం రూపొంచించబడిన చట్టాలు ను కఠిన తరంగా అమలు ,పర్యవేక్షణ మరియు ప్రభుత్వ సహాయ సహకారాలతో గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పూర్తి స్థాయి లో ఒక ప్రణాళికా బద్ధంగా అవగాహన సదస్సు కార్యక్రమాలు,ర్యాలీలు, గోడపత్రికలు,హోర్డింగ్స్, పాంప్లెట్స్ చెప్పట్టడం జరుగుతుందని తెలిపారు. వీధిబాలలు, భిక్షాటన చేస్తూ ఉన్న బాలల కోసము ప్రత్యేక దృష్టి సారించింది వారికి విద్య తో కూడుకున్న అన్ని వసతులు తో పునరావాసం కల్పించే విధంగా ప్రభుత్వ సహాయ సహకారాలతో చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## సరదాగా కాసేపు.... వర్కింగ్ జర్నలిస్టుల ఆహ్లాదయాత్ర...



**కాకినాడ,జూలై 1 (వార్తాప్రభ) :** చిన్న,స్థానిక పత్రికల సంక్షేమ సంఘం ప్రతినిధి రాయవరపు ప్రభాకర్, సీనియర్ జర్నలిస్ట్ మంగా శివరామ కృష్ణ ఆధ్వర్యంలో రెండు రోజులు ఆట విడుపుగా ఆహ్లాదయాత్ర చేసారు. మారేడుమిల్లి దగ్గరలో ఉన్న బ్లూ మూన్స్ ఈకో రిసార్ట్స్ లో రెండు రోజులు పాటు సేద తీరారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎంతో ఒత్తిడితో కాకినాడ సిటీ అండ్ రూరల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ఎంతో ఒత్తిడితో పని చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిన్న పత్రికల సంక్షేమ సంఘం ప్రతినిధి రాయవరపు ప్రభాకర్ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులు మానసిక ఉల్లాసంతో పని ఒత్తిడిని పక్కనపెట్టి సరదాగా గడపాలని ఉద్దేశ్యంతో సీనియర్ పాత్రికేయులు మంగా వెంకట శివ రామకృష్ణ ,అనసూరి ఆనందరావు,ఆంధ్రభూమి రాజు ల పర్యవేక్షణలో మారేడు మిల్లి ఆహ్లాదయాత్ర ఏర్పాటు చేసారు. శనివారం మధ్యాహ్నం కాకినాడ నుండి జర్నలిస్టులు మారేడు మిల్లి చేరుకుని, అక్కడ బ్లూ మూన్స్ ఈకో రిసార్ట్స్ లో బస చేసారు. జర్నలిస్ట్ లు గోపి, మోహన్, సిటీ కేబుల్ ప్రసాద్,కొండా,వెలుగు శ్రీను,వాసంశెట్టి శ్రీనివాస్, బాల, అర్జున్ విశ్వనాధుల,వెంకట్, యాగ్నేష్ లు రాత్రి అంతా పారే సెలయేరు ప్రక్కన ఆట,పాట లతో సేద తీరారు. ఎంతో ఆనందంగా మరుసటి రోజు ఆదివారం సాయంత్ర వరకు ఉల్లాసంగా ఉత్సాహం గా వయసుని కూడా ప్రక్కన పెట్టి సీనియర్ జర్నలిస్టుల గడిపారు. ఈ సందర్భంగా రాయవరపు ప్రభాకర్ మాట్లాడుతూ, జర్నలిస్టులు తమ వృత్తిలో భాగంగా అనేక ఒత్తిళ్లు గురౌతున్నారు అని అటువంటి వారికి మానసిక ప్రశాంతత కోసం ప్రతియేటా రెండు సార్లు ఈ అహ్లాద యాత్ర ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. త్వరలో జర్నలిస్టులు ,వారి కుటుంబాల కోసం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ ఆఫ్ కోకనాడ అధ్యక్షుడు బిందాన సురేష్ మాట్లాడుతూ ఎంతో వ్యయంతో మాకోసం తన సమయాన్ని కేటాయిస్తూ ఈ విహార యాత్రలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ విహార యాత్రలో పాత్రికేయులు కరుణ,99రాజేష్ సతీష్,సుబ్బు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు

● తెలుగుదేశం మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం : ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



**గిద్దలూరు,జూలై 1 (వార్తాప్రభ) :** గిద్దలూరు నియోజకవర్గంలో సోమవారం ఇంటింటికి పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పండగల నిర్వహించారు. ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నియోజకవర్గంలోని గిద్దలూరు, రాచర్ల, అర్ధవీడు, కంభం, బెస్తవారిపేట, కొమరోలు మండలాలలో ఇంటింటికి వెళ్లి పెన్షన్ దారులకు, పెన్షన్లు అందజేశారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ఏప్రిల్, మే,జూన్ నెలలకు1,000 రూపాయల చొప్పున పెరిగిన పెన్షన్ 4,000 రూపాయలతో కలిపి 7 వేల రూపాయలు పెన్షన్ ముత్తుముల అశోక్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముత్తుముల అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్డీఏ ప్రభుత్వం ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ పెంచిన పెన్షన్ తో పాటు ఇంటికె పెన్షన్లు అందించామన్నారు. అలానే పెరిగిన పెన్షన్ల వివరాలు వెల్లడించారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అశోక్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. పెన్షన్ తీసుకునే పెన్షన్ దారులు ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్లతో చాలా ఆనందంగా ఉన్నారని మేము ఎంతో గౌరవంగా జీవిస్తామని పెన్షన్ దారులు చెబుతున్నట్లుగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వమని రానున్న రోజుల్లో 18 సంవత్సరాల దాటిన ప్రతి మహిళకు 1,500 రూపాయలు, సంవత్సరానికి మూడు సిలిండర్లు, తల్లికి వందనం కింద చదువుకునే ప్రతి విద్యార్థి తల్లికి 15,000 వేల రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి 20వేల రూపాయలు అందించే కార్యక్రమాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు చేపట్టబోతున్నారని అన్నారు. పెన్షన్ల పంపిణీ సందర్భంగా ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, జనసేన పార్టీ ఇన్ చార్జ్ బెల్లంకొండ సాయిబాబు, బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాడిబోయిన రామస్వామి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం




**శేరిలింగంపల్లి,జూలై 1 (వార్తాప్రభ):** జాతీయ వైద్యుల దినోత్సవాన్ని హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయంలో(ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బీ జే రావు,డాక్టర్ జీ శశికాంత్,డాక్టర్ నిగమ్ రిజిస్ట్రార్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో హెచ్సీయూ చీఫ్ మెడికల్ ఆఫీసర్,హైదరాబాదు డాక్టర్స్ ఫోరమ్ కన్వీనర్కెప్టెన్ రవీంద్ర కుమార్ స్వాగతోపన్యాసం చేశారు. అనంతరంజ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ బీ.సీ రాయ్ చిత్రపటానికి పుష్పాంజలితో ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం అతిథులు శేరిలింగంపల్లి పరిసర ప్రాంతాలలోని వివిధ ప్రభుత్వ,ప్రయివేటు వైద్యశాలలో రోగులకు ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న 30 మంది వైద్యులను డాక్టర్.బి.సి.రాయ్ పురస్కారం, శాలువా,పుష్పగుచ్ఛం, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా హాస్య బ్రహ్మ శంకరనారాయణ రచించిన 'డాక్టర్ శతకం'హా గ్రంధాన్ని వైస్ ఛాన్స్ లర్ బీజే రావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కొండాపూర్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు త్రివేణి,వాణి సాంబశివరావు,ధర్మసాగర్, జనార్ధన్,పాలం శ్రీను, అమ్మయ్య చౌదరి,విష్ణు ప్రసాద్,కుమారి,దివ్య , వరలక్ష్మి,వీణ,సుజాత,హస్పిటల్ సిబ్బంది,వైద్యులు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాము,శివ ల జన్మదిన వేడుకలు.

**కూకట్ పల్లి,జూలై 1(వార్తాప్రభ):**కూకట్పల్లి దీనబంధు కాలనీ యువ నాయకులు, వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రియ శిష్యులు, సోదరులు రాము మరియు శివ ల పుట్టినరోజు సందర్భంగా సోమవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారి యొక్క ఆశీస్సులను తీసుకోవడం జరిగింది, అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు రాము శివా లను మనస్పూర్తిగా ఆశీర్వదించి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర సాయి,వీరేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల పాఠశాలలో ఘనంగా అఖిలేష్ యాదవ్ జన్మదిన వేడుకలు





**హైదరాబాద్,జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి మరియు ప్రస్తుత మెంబర్ ఆఫ్ పార్లమెంట్, దేశ్ కి నేత అయిన అఖిలేష్ యాదవ్ జన్మదిన సందర్భముగా జంట నగరాల "యాదవ వాహిని" సభ్యులచే దివ్యాంగుల పాఠశాలలో కేక్ కట్ చేసి, అనంతరం మానసిక దివ్యాంగులకు భోజనకార్యక్రమమును ఏర్పాటు చేసారు. ఈ సందర్భముగా తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ న్యాయవాది సి. శ్రీనివాస బాబా చరవాణి ద్వారా సందేశము పంపుతూ ప్రస్తుత కాలానికి అనుగుణంగా యువత అఖిలేష్ యాదవ్ వంటి నాయకుల నాయకత్వ లక్షణాలని అంది పుచ్చుకొని రాబోయే కాలములో ప్రస్తుత రాజకీయాలను నడుపుతున్న అగ్ర వర్గాలకు దీటుగా రెండు తెలుగు రాష్ట్రాలలో ఎదగాలని తెలిపారు.ప్రపంచ వ్యాప్తంగా దివ్యాంగులు సమాజంలో ఎవరికి తక్కువ కాదు అనే విధంగా అనేక రంగాలలో దివ్యాంగులు అద్భుతంగా రాణిస్తున్నారని, వారిని స్పూర్తిగా మరింతగా ధైర్యంగా సమాజంలో ముమ్ముందుకు సాగాలని శ్రీనివాస్ బాబా పిలుపు నిచ్చారు.

## ఆందోళనకు గురికావద్దు.... అండగా ఉంటా

### - ఏం.ఏ.నగర్ కాలనీ వాసులకు ఏం.ఎల్. ఏ. గాంధీ భరోసా





**శేరిలింగంపల్లి,జూలై 1 (వార్తాప్రభ):** మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం.ఎ నగర్ కాలనీ లో ఎన్నో ఏండ్లుగా నివసిస్తున్న పేద,మధ్య తరగతి ప్రజలకు ఇటీవల హెచ్.ఎం.డి.ఏ అధికారులు నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పర్యటించి పేద,మధ్య తరగతి ప్రజలకు ధైర్యం చెప్పి భరోసానిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీహా మాట్లాడుతూ ఎం.ఏ నగర్ కాలనీ వాసుల తీవ్ర ఆందోళనకు గురి అవుతున్న నేపథ్యంలో వారికి ధైర్యం చెప్పి, అన్ని విధాలుగా అండగా ఉంటామనిభరోసా కల్గించారు.ఎన్నో ఏండ్లుగా నివాసం ఉంటున్న పాత ఇండ్లలో నివాసం ఉంటున్న పేద,మధ్య తరగతి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడలసిన బాధ్యత ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా మన పైన ఉందని అవసరమైతే ప్రభుత్వం దృష్టికి,హెచ్.ఎం.డి.ఏ కమిషనర్ దృష్టికి,కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లిఎన్నో ఏండ్లుగా నివాసం ఉంటున్న పాత ఇండ్లలో నివాసం ఉంటున్న పేద,మధ్య తరగతి ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యేహా తెలిపారు.ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్వర్ షరీఫ్,కృష్ణ రావు,జంగం మల్లేష్,రాజు గౌడ్,శివ,వెంకటేష్, నరేష్,రాజు,దశరథ్,రహ్మతుల్లా,భీమ్ రాజు,నర్సింలు గౌడ్,నాగరాజు, పాండు,కాలనీ వాసులు పాల్గొన్నారు

## అశ్వరావుపేట ఎస్ఐ ఆత్మహత్య ఘటనపై సిఎం, డిజిపి దృష్టికి తీసుకెళ్తా

- ఒత్తిళ్లకు గురి చేసిన వారిపై చర్యలు తీసుకోండి
- జిల్లా కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ నాయక్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అశ్వరావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను కలుపు మందు తాగి సూసైడ్ అటెండ్ చేసి సికింద్రాబాద్ యశోద హాస్పిటల్లో ట్రీట్మెంట్ తీసుకుంటున్న సమాచారం అందిన వెంటనే జిల్లా కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ నాయక్ ఎస్సైని పరామర్శించి ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు పూర్తిస్థాయిలో డాక్టర్లకు సహకరించాలని ధైర్యంగా ఉండాలని సూచించారు కుటుంబ సభ్యులను జరిగినటువంటి ఇబ్బందులను తెలుసుకొని ఎస్సై కి ఇలాంటి పరిస్థితి రావడం ఎంతో బాధాకరమని అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఈ ఘటనకు గిరిజన నాయకుడిగా జరిగినటువంటి పరిస్థితులపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నట్టు తెలిపారు దళిత అధికారిని ఎన్నో రకాలుగా అవమానపరిచి చివరికి ఆత్మహత్య చేసుకునేంత ఒత్తిళ్లకు గురి చేశారని %ంఱ% శ్రీను తెలిపారని అన్నారు పోలీస్ ఉన్నతాధికారులు ప్రవర్తించిన తీరును ఎండగడుతూ ఈ ఘటనపై %జవీ% కి పూర్తి స్థాయిలో సమాచారం అందించి ఇందుకు కారకులను కఠినంగా శిక్షించేలా ముందుకు వెళ్తామని త్వరలో దళిత గిరిజన సంఘాలను ఏకం చేసి డీజీపీ ని కలుస్తామని దళిత అధికారిపై జరిగిన ఘటనపై బాధ్యులను శిక్షించేంతవరకు ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు జిల్లాలో అన్ని శాఖల అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడే బడా వ్యక్తులకు పూర్తిస్థాయిలో సహకరిస్తూ దళిత గిరిజనులను టార్గెట్ చేస్తున్నారని ఎవరు మాట్లాడితే వారి గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతుందని ప్రభుత్వ మారిన అన్ని శాఖల అధికారుల ప్రవర్తన తీరు మారలేదని ఆరోపించారు

## నాగారం లో సైన్ హాస్పటల్ ను ప్రారంభించిన చైర్మన్ చంద్రారెడ్డి




**కీసర,నాగారం,జులై,0 1:(వార్తా ప్రభ)**కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ ఎల్ నగర్ లో సైన్ హాస్పిటల్ ను ప్రారంభించిన నాగారం మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి తదనంతరం హాస్పిటల్ స్థాపించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బుజ్జ శ్రీనివాస్ గౌడ్, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Principal Civil Judge (Junior Division) At Vijayawada
O.S. No. 1923/2022
Between :-
State Bank of India RACPC-II, Rep. by its Chief Manager, Vijayawada. ... Plaintiff
And
Nimishakavi Venkata Subrahmanya Sharma ... Defendant
Address :
Nimishakavi Venkata Subrahmanya Sharma, S/o. Subba Rao, R/o. D.No. 40-15-1/28, Sakunthala Apartments, Brindavan Colony, Near Sindhu Bhavan, Labbipet, Vijayawada.
పై నెంబరు దావాలోని ప్రతివాదికి దావా సమన్లు శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా ఆర్డర్ వేసి యున్నారు. కావున సదరు ప్రతివాది ది. 22-07-2024వ తేదీన ఉదయం గం. 10-30 నిమిషాలకు శ్రీ కోర్టు వారి ముందు ప్రత్యక్షంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై అక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షము నందు తీర్మానించ బడునని తెలియపరచడమైనది.
**వాయిదా తేది : 22-07-2024**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
**V.V.P. DHARMA RAYUDU**
Advocate
Lotus Land Mark, Ayodha Nagar, Vijayawada-520003.
Cell : 9849964983.
01-07-2024.

## ధన్వంతరి అనుభవ వైద్య సంఘం ఆధ్వర్యంలో డాక్టర్స్ డే కార్యక్రమం



**జగద్గిరిగుట్ట జూలై 1 (వార్తాప్రభ)** : వైద్యుల దినోత్సవం (డాక్టర్స్ డే) ను పురస్కరించుకొని జగద్గిరిగుట్ట ధన్వంతరి అనుభవ వైద్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం జగద్గిరిగుట్టలోని కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్లు కొలుకుల జగన్, మంత్రి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు కార్పొరేటర్ చేతుల మీదుగా కేక్ కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కార్పొరేటర్ జగన్ మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి ఎంతో ఉన్నతమైనదని, వైద్యులను దేవునితో సమానంగా చూడడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ముఖ్యంగా ప్రజలకు ఎల్లవేళలా పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న ఆర్.ఎం.పి ,పి.ఎం.పి డాక్టర్ల కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు. విష్ణువర్ధన్. రవికుమార్. రాము. శోభన్ బాబు. శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా కంటకంగా ఉన్న కొత్త క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలి

- బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన
- జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేసిన బిబిఏ నేతలు






**విజయవాడ, జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కేంద్ర ప్రభుత్వం ఇటీవల రూపొందించిన కొత్త క్రిమినల్ చట్టాలను జూలై 1వ తేదీ నుండి అమలు జరుపుతున్న నేపథ్యంలో ఆ చట్టాలు ప్రజా కంటకంగా ఉన్నందున వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బార్ సభ్యులు సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది శ్రీ సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నాటి చట్టాలలో మార్పులు చేసి పాత సీసాలో కొత్త సారా అన్నట్లుగా కొత్తగా ఈ క్రిమినల్ చట్టాలను రూపొందించారని ఈ చట్టాల వల్ల న్యాయ వ్యవస్థ పరిధిలో జరగాల్సిన కేసుల విచారణ అంతా పోలీసుల ఆధీనంలోకి వెళ్లిపోతోందని ఆయన అన్నారు. దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఏదైనా కేసులో నిందితునికి 15 రోజులలోపు బెయిల్ ఇవ్వాల్సి ఉన్నా 90 రోజుల వరకు నిందితునికి బెయిల్ ఇవ్వకుండా అతనిని పోలీసులు తమ ఆధీనంలో ఉంచుకోవచ్చని, అంతే కాకుండా న్యాయవ్యవస్థ ద్వారా పరిష్కరించాల్సిన కేసులను పోలీసు అధికారులే పరిష్కరించనున్నారు. ఈ విధంగా చేయడం వలన కేసులు పరిష్కారం కాకపోవడమే కాకుండా ప్రజలకు త్వరగా న్యాయం జరగదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ కొత్త చట్టాలను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొత్త చట్టాలను చేసేటప్పుడు న్యాయవ్యవస్థతో పాటు అన్ని రాష్ట్రాలలోని బార్ నేతలతో కూడా సంప్రదించి చట్టాలను రూపొందించేలా చూడాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త చంద్రమౌళి మాట్లాడుతూ ఈ కొత్త చట్టం ప్రజలకు ఒకంత మేలు జరిగే విధంగా ఉన్నా.. ఎక్కువ భాగం ప్రజలకు అన్యాయం జరిగేలా ఈ కొత్త క్రిమినల్ చట్టాన్ని రూపొందించారని వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం బార్ కార్యదర్శి అరిగెల శివరామప్రసాద్ (రాజా) నేతృత్వంలో బార్ సభ్యులు కొత్త క్రిమినల్ చట్టాన్ని రద్దు చేయాలని ప్లే కార్డ్సు ప్రదర్శిస్తూ ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి కలెక్టర్ డా. జి. సృజనకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు సోము కృష్ణమూర్తి, సంపర శ్రీనివాసరావు, మరియు బార్ కార్యవర్గ సభ్యులు, యువ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ విజయవాడ 12వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టు
M.V.O.P. No. 134/2023
Between :-
Sayyed Billall @ Syed Bilal @ Sd.Bilal ... Petitioner
And
1). Routhu Manikanta ... R-1
2).Tanikadu Sai Kumar ... R-2
3).Sirikuri Venkateswarlu ... R-3
4).Shriram General Insurance Co. Ltd., ... R-4
... Respondents
To
Routhu Manikanta, S/o. Satyam Naidu, Age : 22 Years, Driver of Auto, D.No. 4-4, Ramalingeswara Nagar Katta, Putta Road, Patamata Lanka, Vijayawada, NTR District. ... R-1
To
Tanikadu Sai Kumar, S/o. Sadhanand, Age : 28 Years, Owner of Auto, D.No. 61-2-170, Opp : Enadu Colony, Ramalingeswara Nagar, Vijayawada, NTR District. ... R-2
To
Sirikuri Venkateswarlu, S/o. Chandraiah, Age : 40 Years, Owner of Auto, Cheruvu Centre, Agiripalli, Krishna District .. R-3
పై నంబరు పిటీషన్లో 1వ, 2వ మరియు 3వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని సమన్లు పంపిననూ, తీసుకొనక కాలయాపన చేస్తున్నందున, ఈ నోటీసు ద్వారా మీ యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు 23-7-2024నకు వాయిదా వేసి యున్నారు. కావున ది. 23-7-2024న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి యదుట స్వయముగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై, ఆక్షేపణలున్న యెడల తెలుపవలెను. లేని యడల పిటీషన్ మీ పరోక్షమున తీర్మానింపబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
**K. సురేష్ కుమార్**
పిటిషనర్ తరపు న్యాయవాది
విజయవాడ. సెల్ : 9290129756
01-07-2024.

In the Court of the IInd Additional Senior Civil Judge At Vijayawada
I.A. 734/2020 In I.P. No. 73/2021
Between :-
Tupakula Lakshmaiah ... Petitioner
And
Velpula Narasimha Rao And 2 Others ... Respondents
To
1. Daasi Pradeepkumar, S/o. D. Koteswara Rao, R/o. D.No. 32-1-16, Praja Sakthi Nagar, Ramachandra Street, Opp : Navodaya Street, Vijayawada-10. ... Respondent No. 2
2. Derutula Kasipathi Rao, S/o. D. Butchaiah, D.No. 21-6-16B, Bramaraju Veedhi, Muthyalampadu, Vijayawada. ... Respondent No. 3
పై నెంబరు దావాలోని రెస్పాండెంట్లు 1, 2 వారలకు వారి యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేస్తున్నందున, ఈ పేపరు ప్రకటన ద్వారా మీరు ది. 24-07-2024న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల పై పిటీషన్ మీకు పరోక్షముగా తీర్మానింపబడునని తెలియజేయడమైనది.
**వాయిదా తేది : 24-07-2024**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
**కునుకు రాజశేఖర్**
న్యాయవాది
కునుకు గంగయ్య వీధి, గాంధీనగరం, విజయవాడ - 03.
01-07-2024.

In the Court of the IInd Additional Senior Civil Judge At Vijayawada
I.P. No. 73/2021
Between :-
Tupakula Lakshmaiah ... Petitioner
And
Velpula Narasimha Rao And 2 Others ... Respondents
To
1. Daasi Pradeepkumar, S/o. D. Koteswara Rao, R/o. D.No. 32-1-16, Praja Sakthi Nagar, Ramachandra Street, Opp : Navodaya Street, Vijayawada-10. ... Respondent No. 2
2. Derutula Kasipathi Rao, S/o. D. Butchaiah, D.No. 21-6-16B, Bramaraju Veedhi, Muthyalampadu, Vijayawada. ... Respondent No. 3
పై నెంబరు దావాలోని రెస్పాండెంట్లు 1, 2 వారలకు వారి యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేస్తున్నందున, ఈ పేపరు ప్రకటన ద్వారా మీరు ది. 24-07-2024న ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల పై పిటీషన్ మీకు పరోక్షముగా తీర్మానింపబడునని తెలియజేయడమైనది.
**వాయిదా తేది : 24-07-2024**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
**కునుకు రాజశేఖర్**
న్యాయవాది
కునుకు గంగయ్య వీధి, గాంధీనగరం, విజయవాడ - 03.
01-07-2024.

## శ్రీకృష్ణదేవరాయ చరిత్ర పుస్తకం ను బిసి నేత "భేరి" కి బహుకరించిన సేవతత్పరులు ఆల బాలయ్య



**హైదరాబాద్,జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చరిత్ర గ్రంథకర్త యద్దనపూడి వెంకటరత్నం కలం నుండి వెలువడిన ఉత్గ్రంథం"యదుకులోద్భవ, యాదవకులాంబరద్యుమణి శ్రీకృష్ణదేవరాయలు పరిశోధన గ్రంథాన్ని రచించారు. ఈ గ్రంథాన్ని ప్రచురించిన సేవా తత్పరులు, చరిత్ర ఉపాసకులు ఆల బాలయ్య యాదవ్ శ్రీకృష్ణదేవరాయల చరిత్ర పుస్తకాన్ని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ కి అందజేశారు. రచయిత యద్దనపూడి వెంకటరత్నం శ్రీకృష్ణదేవరాయలు యాదవ కులస్తుడని సమర్థించడానికి ఎన్నో ఆధారాలు ఈ పుస్తకం లో చూపించారు, మరెన్నో శాసనాలు శోధించారు,అనేక గ్రంథాలు పరిశీలించారు, అనేక వ్యాసాలను అవగాహన చేసుకుననీ వాటి సారాంశం కోరికరించి శ్రీకృష్ణదేవరాయ పుస్తకాన్ని రచించారు. ఈ సందర్భంగా ఈ పుస్తక ప్రచురణకర్త ఆలా బాలయ్య యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు యాదవ వంశస్తుడని, చంద్రవంశ క్షత్రియుడని, యాదవ రాజు అని వాళ్లు వేయించిన శాసనాల ద్వారా తెలుస్తుందని అన్నారు. ఆనాటి కవులు కూడా వారి రచనల్లో ఈ విషయాన్ని స్పష్టం చేశారనీ,కానీ కొన్ని కులాల వారు శ్రీకృష్ణదేవరాయలు మా కులస్తుడని చెప్పుకోవడం ఖండించదగినదని అన్నారు. యద్దనపూడి వెంకటరత్నం శ్రీకృష్ణదేవరాయల కులాన్ని గురించిన వాస్తవ చరిత్రను లోకానికి అందించాలని దృఢ సంకల్పంతో ఆధారాలతో సహా ఈ పుస్తకాన్ని రచించారని అన్నారు. శ్రీకృష్ణదేవరాయలు అంతటి మహా చక్రవర్తిని కేవలం కులకోణంలో చూడకూడదని, అటువంటి మహా పురుషుడు అందరివాడుగానే గౌరవించబడాలని అన్నారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు యాదవ వంశస్తుల గొప్ప చక్రవర్తి మరియు మంచి పరిపాలన అందించిన రాజు అని అన్నారు. యాదవులు కచ్చితంగా యాదవ చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు చరిత్రను తెలుసుకోవాలని అది మన వారసత్వమని, యాదవ కులోద్భవ, యాదవ కులాంబరధ్యుమణి శ్రీకృష్ణదేవరాయలు పరిశోధనా గ్రంధాన్ని ప్రతి ఒక్కరూ చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి డప్పు కొట్టు హరిబాబు యాదవ్, బిల్డర్ ప్రసాద్ యాదవ్, సురేష్ యాదవ్, గోపి యాదవ్, బిల్డర్ శివా యాదవ్ నర్సింహా యాదవ్ మరియు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వదర్లపాడు పింఛన్లు పంపిణీలో పాల్గొన్న కూటమి నాయకులు.



**కైకలూరు జూలై 1 (వార్తా ప్రభ)** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానం ప్రకారం 3000 నుంచి 4000 కు పెంచుతూ జులై నెలలో 7000 రూపాయలను ప్రతి ఒక్క పింఛన్ దారునికి ఈరోజు అందజేయడం జరిగినది.ప్రతి గ్రామపంచాయతీ సచివాలయం సిబ్బందితో పాటు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు గ్రామంలో ఉన్న టిడిపి బిజెపి జనసేన నాయకులు కలిసి ప్రతి ఒక్క పింఛనుదారునికి అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కైకలూరు మండలం వదర్లపాడు గ్రామంలో కూటమి నాయకులు , కైకలూరులో టిడిపి అధ్యక్షులు పెనుమచ్చ త్రినాధ రాజు, కూటమి నాయకులు వడుపు ప్రసాద్, పెరుగు నాగరాజు, పుష్పాల సూర్య ప్రకాష్ రావు,సచివాలయం సిబ్బంది,పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## అయ్యన్న నిర్ణయమే 'ప్రధానం'!

మరో 25 రోజుల్లో రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అవుతున్నాయి. ఇవి కూడా బడ్జెట్ సమావేశాలే కావడం గమనార్హం. దీంతో అందరి దృష్టీ.. ఇప్పుడు అసెంబ్లీపైనే ఉంది. సాధారణంగా సమావేశలు ప్రారంభం అవుతున్నప్పుడు.. లేదా.. ప్రారంభమ య్యాక.. సభల గురించి చర్చించుకోవడం కామనే. కానీ, ఏపీ విషయానికి వస్తే.. ఇక్కడ ప్రత్యేక పరిస్థితి నెలకొంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీకి 11 సీట్లు రావడం.. కూటమికి 164 సీట్లు రావడంతో ప్రధాన ప్రతిపక్షం అనేది వైసీపీకి ఇవ్వాలా? వద్దా..? అనేది చర్చగా మారింది. దీంతో ఇప్పుడు అసెంబ్లీపైనే అందరూ దృష్టి పెట్టారు.వాస్తవానికి ప్రధాన ప్రతిపక్షం అనేది రాజ్యాంగంలో ఎక్కడా లేకపోయినా.. గుర్తింపు కోసం.. గౌరవం కోసం.. భద్రత కోసం.. పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. దీనిని హోదాగా కూడా భావిస్తున్నారు. అయితే.. దీనికి కోరం(10 శాతం మంది సభ్యులు) ఉండాలన్న విషయంపైనే చర్చ సాగుతోంది. వాస్తవానికి ఇలాంటి ప్రతిపాదన కూడా ఏమీ లేదు. అయినప్పటికీ.. దీనిపైనే చర్చసాగుతోంది. ఈ విషయంలో ఇప్పుడు పార్టీల పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ.. స్పీకర్‌గా ఉన్న అయ్యన్న పాత్రుడికి ఇబ్బందిగా మారింది. తాను ఎలాంటి నిర్ణయం తీసుకున్నా ఇబ్బందేనని భావిస్తున్న ఆయన.. తాజాగా అడ్వొకేట్ జనరల్‌ను సంప్రదించినట్టు తెలిసింది.ప్రస్తుతం ఏజీగా దమ్మాలపాటి శ్రీనివాస్ ఉన్నారు. ఆయనను సంప్రదించి.. తద్వారా.. చట్టపరంగా ఎలాంటి చర్యలు తీసుకునేం దుకు అవకాశం ఉంటే అలానే ముందుకు సాగాలని.. అయ్యన్న భావిస్తున్నట్టు సమాచారం. కానీ, చట్టంలోనూ కోరం గురించి కానీ, ప్రధాన ప్రతిపక్షం గురించికానీ.. చెప్పలేదు. దీంతో ఇప్పుడు ఏం చేయాలన్నది అయ్యన్న చేతిలోనే ఉంది. ఆయన ఇస్తే.. వైసీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కుతుంది. లేకపోతే.. సాధారణ ఫ్లోర్ లీడర్‌గానే జగన్ మిగిలిపోవాలి. ఈవిషయంలో మేధావు లు కూడా పలు సూచనలు చేస్తున్నారు.వైసీపీకోరుతున్నట్టు ప్రధాన ప్రతిపక్షం హోదా ఇవ్వడం మంచిదని కొందరుమేదావులు చెబుతున్నారు. ఇలా ఇచ్చినందున పోయేది ఏమీలేదని చెబుతున్నారు. పైగా.. స్పీకర్ సహా ప్రభుత్వ గౌరవం.. ఉదారత్వం.. వంటివి వెలుగు చూస్తాయని అంటు న్నారు. అలా కాకుండా.. వైసీపీని పక్కన పెడితే.. సభ హుందాతనంపై ప్రభావం పడుతుందని చెబుతున్నారు. ప్రధాన ప్రతిపక్షం ఇస్తే.. ఒకరకంగా.. ఇవ్వకపోతే.. మరోరకంగా సభలో ఏమీ ఉండబోదని చెబుతున్నారు. గతంలో ప్రధాన ప్రతిపక్షం హోదా ఉన్నప్పటికీ.. చంద్రబాబుకు మైక్ ఇవ్వలేదన్న విషయాన్ని కొందరు ప్రస్తావిస్తున్నారు. ఏదేమైనా ఇప్పుడు అయ్యన్న నిర్ణయమే ప్రధానంగా మారింది. మరి ఏం చేస్తారో చూడాలి.

## అర్జీల పరిష్కారంలో జవాబుదారీతనం ముఖ్యం

■ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా 87 అర్జీలు ■ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన



**విజయవాడ పశ్చిమ జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే అర్జీలను అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో పరిష్కరించడం ప్రధానమని కలెక్టర్ డా. జి.సృజన అన్నారు.సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సృజన.. డీఆర్వో వి.శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.కిరణ్మయి, హౌసింగ్ పీడీ రజనీ కుమారితో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల వినతులను క్షుణ్నంగా పరిశీలించి నిర్దేశ గడువులోగా నాణ్యంగా పరిష్కారం చూపాలన్నారు. జిల్లాస్థాయి అధికారులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని.. ఎప్పటికప్పుడు నాణ్యమైన సమీక్ష నిర్వహించడం ముఖ్యమన్నారు. వినతుల పరిష్కారంలో కచ్చితమైన సమాచారంతో కూడిన సమాధానాలను అందించాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మొత్తం 87 అర్జీలు అందగా.. వీటిలో రెవెన్యూ-29, ఎంఏయూడీ-17, పోలీస్-10, సర్వే అండ్ సెటిల్‌మెంట్-4, ఎడ్యుకేషన్-1, వ్యవసాయ మార్కెటింగ్-1, ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్-4, ఉపాధి-1, డీఆర్‌డీఏ-5, మైన్స్ అండ్ జియాలజీ-1, ఆరోగ్యం-1, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు-1, రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్-1, పంచాయతీరాజ్-1, పౌర సరఫరాలు-2, గ్రామీణ నీటి సరఫరా-2, బీసీ సంక్షేమం-2, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం-1, ఏపీఎస్ఆర్‌టీసీ-1, రహదారులు, భవనాలు-1, సహకారం-1 అర్జీ ఉన్నాయన్నారు.పర్యావరణ హిత జీవనశైలిని అలవరచుకోవాలి: కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన.. అధికారులు, సిబ్బంది పర్యావరణ హిత జీవనశైలిని అలవరచుకోవాలని.. ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని సూచించారు. బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న మనం పర్యావరణ హిత విధానాలను అనుసరిస్తూ మరో పదిమందికి తెలియజేయాలని కలెక్టర్ సృజన సూచించారు.కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, డ్వామా పీడీ జె.సునీత, డీఎస్వో జి.మోహన్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో ఘనంగా పింఛన్ పంపిణీ కార్యక్రమం



**గోనెగండ్ల.జూలై 01.(వార్తాప్రభ ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ కానుక కార్యక్రమం ప్రతి వీధిలో అవ్వ తాతలకు మండల కేంద్రమైన గోనెగండ్లలో గోకారిమియా దర్గా సమీప వీధిలో సచివాలయం సిబ్బందితో కూటమి నాయకులు కొత్తింటి ఫిక్రుద్దీన్, షేక్ షావలి , అక్బర్ వలి,గానిగ భాష తదితర టిడిపి నాయకులు పాల్గొని ఇంటింటికి చంద్రన్న పింఛన్ కానుకను పంపిణీ చేస్తున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీని మొదటి సంతకంతో అవ్వ తాతలకు 4000 పెన్షన్ పెంచడం జరిగింది. ఎన్నికల్లో మూడు నెలలు నుంచి 1000 రూపాయలు పెంచుతూ మొత్తం 7000 జులై ఒకటో తేదీన నేడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ ను అవ్వ తాతలకు అందించడం జరిగింది. అలాగే దివ్యాంగులకు 6000 రూపాయలు పెన్షన్ అందించడం జరిగింది.ఈ సందర్భంగా అవ్వతాతలు, దివ్యాంగులు ఎంతో ఆనందంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం టిడిపి నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి భారీ మెజార్టీతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేకల మునెప్ప,మేకల రవి,సత్య నారాయణ,బోగ్గ రమేష్ నాయుడు,గోకారి,బతకన్న నగిరి కాజ పటేల్,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జన్యు సవరణలో భారత శాస్త్రవేత్తల కీలక పురోగతి

### జన్యు వ్యాధుల చికిత్సకు ఆశాజనకం





**విజయవాడ: జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భారత శాస్త్రవేత్తలు జన్యు సవరణ రంగంలో చేసిన ఒక ముఖ్యమైన పురోగతి, జన్యు వ్యాధులకు కొత్త చికిత్సలను అందించే మార్గాన్ని సమకూర్చగలదని ఎల్వీపిఇఐ పరిశోధక బృంద అధిపతిడాక్టర్ ఇందుమతి మారియప్పన్ తెలిపారు. ఈ మేరకు తమ ఆసుపత్రి బృందం సహకారంతో చేసిన పరిశోధన ఫలితాలు వెల్లడించారు. న్యూఢిల్లీ లోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ - ఇన్స్టిట్యూట్ ఆఫ్ జినోమిక్స్ అండ్ ఇంటిగ్రేటివ్ బయాలజీ (సిఎస్ఐఆర్-ఐజీఐబి), హైదరాబాద్ లోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్వీపిఇఐ) పరిశోధకులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతికతలకంటే మరింత ఆధునిక, ఖచ్చితమైన సమర్థవంతమైన జన్యు సవరణ సాధనాన్ని అభివృద్ధి చేసి, పరీక్షించారని చెప్పారు.సిఎస్ఐఆర్-ఐజీఐబిలోని డాక్టర్ దేబోజ్యోతి చక్రవర్తి నేతృత్వంలోని బృందం 'సిఆర్ ఐఎస్ పీఆర్' జన్యు పరిష్కరణ వ్యవస్థలో ఉపయోగించే 'సీఏఎస్9' ప్రోటీన్ ను మెరుగుపరచడంపై దృష్టి సారించిందన్నారు. 'ఫ్రాన్సిసెల్లా నోవిసిడా' అనే బ్యాక్టీరియా నుండి ఒక సీఏఎస్9 ప్రోటీన్ ను మెరుగుపరచి, 'ఈఎన్ ఎఫ్ఏన్ సీఏఎస్9' అనే మరింత ఖచ్చితమైన సమర్థవంతమైన వేరియంటును పొందామన్నారు. మెరుగుపరచబడిన ఈ ఆధునిక సాధనం జన్యు వ్యాధుల నిర్ధారణ సంభవనీయమైన చికిత్స చేయడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కొత్త సాధనాన్ని చిన్న వయసులోనే తీవ్రమైన దృష్టిలోపానికి దారితీసే 'లెబెర్స్ కాంజినీటల్ అమౌరోసిస్ టైప్ 2' అనే అరుదైన, జన్యుపర కంటివ్యాధి ఉన్న రోగి నుండి తీసుకున్న కణాలలో పరీక్షించామని, ఎల్వీపిఇఐ బృందం రోగి చర్మ కణాలను తీసుకొని, అదే జన్యు పరివర్తనాన్ని కలిగి ఉన్న స్టెమ్ సెల్స్ గా వ పునర్వ్యవస్థీకరించామన్నారు. తరువాత వారు ఈ స్టెమ్ సెల్స్ లో పరివర్తనాన్ని సరిచేసేందుకు ఈఎన్ ఎఫ్ఏన్ సీఏఎస్9' సాధనాన్ని ఉపయోగించామాన్నారు. సరిచేసిన కణాలు పరివర్తనం విజయవంతంగా పరిష్కరించబడిందని నిరూపిస్తూ, మళ్లీ సాధారణ ప్రోటీన్ ఉత్పత్తి చేయగలిగాయనీ చెప్పారు.

## క్వాలిటీ మద్యం అందిస్తామనే ప్రభుత్వం హామీలు మారాలి

■ బడిపిల్లలకు క్వాలిటీ భోజనం పెడతామని దిశగా అడుగులు వేయాలి ■ కళ్లకు గంతలతో నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ ఒక్కరోజు నిరాహారదీక్ష



**విజయవాడ పశ్చిమ, జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మద్యం ప్రియులకు క్వాలిటీ మద్యం అందిస్తామని హామీ ఇచ్చిన తెదేపా ప్రభుత్వం బడిపిల్లలకు మధ్యాహ్నభోజన పథకంలో క్వాలిటీ భోజనం పెట్టాలనే దిశగా హామీ ఇవ్వాలని గాంధీదేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు నేటి గాంధీ ఆర్ ఆర్ గాంధీ నాగరాజన్ డిమాండ్ చేశారు.ఆదివారం మహాత్మాగాంధీని గాడ్సే హత్యచేసిన రోజుకు నిరసనగా ప్రతి నెలా 30వ తేదీన ఆయన కళ్లకు గంతలతో ఒకరోజు నిరాహారదీక్ష చేస్తున్న విషయం పాఠకులకు విదితమే. ఈ సందర్భంగా గాంధీ నాగరాజన్ మీడియాతో మాట్లాడుతు గాంధీ, అంబేద్కర్ మార్గాలలో అహింస పాలన, మంచివిధానంకై అడుగులు వెయ్యాలని నేను చేస్తున్న ఈ ప్రయత్నం ప్రజల సహకారంతోనే విజయవంతం కాగలదని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబుకు తాను మీరు క్వాలిటీ మద్యం ఇవ్వడం కన్నా విద్యార్థుల కు మంచి భోజనం పెట్టాలని కోరుతూ లేఖ వ్రాసినా తగిన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేసారు.తమిళనాడులో కామరాజ్ భారతదేశంలో మొట్ట మొదట పేదపిల్లలు ఆకలితోఎలా చదవగలరు అన్నప్రశ్న ప్రజలలో నుండి తెలుసుకొని మధ్యాహ్న భోజన పథకాన్ని ఏర్పాటుచేసారని, ఆయన కూడ అదేరేషన్ బియ్యాన్ని తినేవారన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఎన్టీరామారావు తెచ్చిన ఈ పథకాన్ని సక్రమంగాఅమలుచేసేంత వరకూ వివిధ రూపాల్లో తన ఆందోళన కొనసాగిస్తానని గాంధీ నాగరాజన్ స్పష్టంచేసారు. మంత్రులు, రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతస్థాయి అధికారులు, లేదా ఉద్యోగుల ఎలాంటి బియ్యాన్ని ఇంట్లో వండుకు తింటున్నారో...అలాంటి తిండికి విద్యార్థులు యోగ్యులు కాదా అంటూ ఆయన ప్రశ్నించారు. అలాగే కొందరు స్వచ్ఛంద సంస్థలు ముసుగులో గాంధీ మహాత్ముడు పేరు వాడుకొని ప్రజా సేవలో పక్కదారి పట్టించి స్వప్రయోజనాల కోసం గాంధీ పేరును వాడుకొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. గాంధీ వేషం వేసినా... గాంధీ గారి పేరుతో ఆశ్రమాలు నిర్వహిస్తున్నా... ఆచరణలో మాత్ర గాంధీ ఆశయాలు పాటించడంలేదని ఆ పేరుతో దోపిడీకి పాల్పడుతున్న మోసగాళ్ల ఆటలు సాగకుండా ప్రభుత్వం అలాంటి వారిపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఏపీ బాధ్యురాలు బంగారు భారతి తదితరులు పాల్గొన్నారు.

## 42 వ,డివిజనులో తెదేపా ప్రభుత్వం పెంచిన పింఛన్లు పంపిణీ పండుగ



**విజయవాడ పశ్చిమ జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలుగుదేశం పార్టీ అధినాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ప్రకారం పెంచిన పింఛన్లు పంపిణీ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 42 వ,డివిజనులో సోమవారం పండుగలా జరిగింది. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణ ప్రదాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి విజనరీ లీడర్ అమరావతి నిర్మాణ రూపకర్త ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ద్వారా అఖండ విజయాన్ని సాధించి నాడు పేద ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం జూలై 1వ తారీఖున అర్హులైన నిరుపేదలకు, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు వారు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ప్రతి ఇంటికి ఈరోజు ఉదయం 5 గంటల నుండి పండగ వాతావరణం నెలకొల్పి ప్రతి ఇంటి పెద్ద బిడ్డ లాగా వారిని ఆదరిస్తూ దేశ చరిత్రలోనే కనివిని ఎరుగని విధంగా ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న చంద్రబాబు నాయుడు పేద ప్రజల ఇంటి ముందు నిలబడి వారికి పెన్షన్ అందజేయడం జరిగిందని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా సి ఎమ్ సూచనల మేరకు రాష్ట్ర కూటమి కుటుంబ సభ్యులంతా నేడు ప్రతి ఇంటికి వెళ్లి వారికి ఇచ్చిన వాగ్దానం ప్రకారం 4000 వేల పెన్షన్ మరియు గడచిన 3 నెలలకు వెయ్యి రూపాయలు అదనంగా కలిపి 3000 పెన్షన్ మొత్తం 7000 రూపాయల పెన్షన్ను వారికి అందజేయటం జరిగింది.రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈరోజు ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ సచివాలయం 130 కింద ఉన్నటువంటి పెన్షన్ దారులకు డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్ మరియు ఎన్టీఆర్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు ముదిగొండ శివ ఆధ్వర్యంలో మరియు యూనిట్ ఇంచార్జ్ ఇరాపని హనుమంతరావు లతో కలిసి 46,44బూత్ కన్వీనర్లు కేసనరమేష్ గౌడ్ మరియు బోరిగొర్ల వెంకట్రావు యాదవ్, మైనారిటీ నాయకులు రెహమాన్ పశ్చిమ నియోజకవర్గం రజక కన్వీనర్ నాంపల్లి కోటేశ్వరరావు , 42వ డివిజన్ కార్యకర్తలు ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పింఛను పంపిణీలో పాల్గొన్న టిడిపి నాయకులు జక్కుల విజయకుమార్.



**కైకలూరు జూలై 1 (వార్తా ప్రభ)** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన వాగ్దానం ప్రకారం 3000 నుంచి 4000 కు పెంచుతూ జులై నెలలో 7000 రూపాయలను ప్రతి ఒక్క పింఛన్ దారునికి ఈరోజు అందజేయడం జరిగినది.ప్రతి గ్రామపంచాయతీ సచివాలయం సిబ్బందితో పాటు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదేశాల మేరకు గ్రామంలో ఉన్న టిడిపి బిజెపి జనసేన నాయకులు కలిసి ప్రతి ఒక్క పింఛనుదారునికి అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కైకలూరు మండలం రాచపట్నం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు జక్కుల విజయకుమార్,కైకలూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి ఈద వెంకటస్వామి, మానికొండ రాజారావు,ఈద రాజు, బూసి రవి ,మరియు గాబ్రియేలు పాల్గొన్నారు.

## జూలై 12, 13, 14 తేదీల్లో ఊర్మిళానగర్ పోలేరమ్మ అమ్మవారి తిరునాళ్ళు

■ దేవస్థానం కమిటీ అధ్యక్షులు సూరసాని రామిరెడ్డి



**విజయవాడ పశ్చిమ జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక భవానిపురం ఊర్మిళా సుబ్బారావు నగర్ లోని గ్రామదేవత పోలేరమ్మ తిరునాళ్లు జూలై 12, 13, 14 తేదీల్లో నిర్వహించనున్నట్లు పోలేరమ్మ దేవస్థానం కమిటీ అధ్యక్షులు సూరసాని రామిరెడ్డి చెప్పారు. ఆదివారం పోలేరమ్మ దేవస్థానంలో తిరునాళ్ల కు సంబంధించిన కరపత్రాలను దేవస్థానం కమిటీ వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు రామిరెడ్డి మాట్లాడుతూ గత 37 సంవత్సరాలుగా పోలేరమ్మ తిరుణాళ్లను నిర్వహిస్తూ వస్తున్నట్లు చెప్పారు . ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. పోలేరమ్మ దేవస్థానం నందు రేకుల షెడ్డు స్థానంలో స్లాబ్ వేయుటకు నిర్ణయించడం జరిగిందని, దసరా కల్లా పూర్తి చేయాలన్న లక్ష్యంతో ఉన్నామని చెప్పారు. కావున స్లాబ్ నిర్మాణానికి దాతలు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ కార్యదర్శి గుత్తావళి విజయబాబు, తుమ్మా తిరుపతిరెడ్డి, దొడ్డా వెంకటేశ్వర రెడ్డి, రాచమల్ల రమణమ్మ, గొందేసి సత్యనారాయణ రెడ్డి, గోపాదబాబు, ప్రధానార్చకులు గంటి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## 46వ డివిజన్ లో సి ఎమ్ చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం



**విజయవాడ పశ్చిమ జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో పింఛన్లు లబ్ధిదారులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి సోమవారం 46 వ,డివిజనులో పాలాభిషేకం చేశారు.ప్రసాద్ థియేటర్ రోడ్ లో వున్నా సచివాలయం వద్ద నవ్యంధ్రప్రదేశ్ కి తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 4 వ సారి ప్రమాణ స్వీకరం చేసిన మొదటి నెలలో నే పేద వారికీ ఇచ్చిన మాట ప్రకారం 3 వేల రూపాయలు పెన్షన్ ని 4 వేల రూపాయలుకి పెంచి ఇచ్చిన మాట ప్రకారం 3వేల రూపాయలు కలిపి 7వేల రూపాయలు ఇస్తున్నా సందర్భంగా రాష్ట్ర తెదేపా బి సి నాయకులు గుర్రం కొండ చేతులు మీదుగా నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఆలాగే లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో 46వ డివిజన్ అధ్యక్షులు ధీటి ప్రభు దాస్,సెక్రటరీ ధనాల శ్రీనివాస్, బీజేపీ నాయకులు పట్నాయక్, అవ్వారు బుల్లబాయ్ ,భాస్కర్ రావు ,సిటీ బి సి నాయకులు ఎనిగళ్ల అమర్ బాబు ,క్లస్టర్ ఇంచార్జ్ లోకేష్ ,జనసేన నాయకులు బుధన ప్రసాద్ ,పీతల హరిబాబు ,గుర్రం ప్రసాద్ ,శ్రీను నాయక్,చుక్క నరేష్,జి.రాజు,మధు, ఉదయ్,మురళి నాయక, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొన్న మంత్రి ఆనం



**నెల్లూరు జులై 01 (వార్తాప్రభ)** పేద ప్రజల సంక్షేమవే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలోని సంగం ఆత్మకూరు ఏ.ఎస్.పేట చేజర్ల మర్రిపాడు అనంతసాగరం మండలాల్లో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పెన్షన్లు పంపిణీ చేశారు. ఆత్మకూరు రూరల్ మండలంలోని బట్టేపాడు గ్రామంలో పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో కలిసి మంత్రి పింఛన్లను అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పెరుమాళ్ళపాడు ఆనంగార్డెన్స్ లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు సామాజిక భద్రత కల్పించడానికి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పింఛన్ల పంపిణీకి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.రాష్ట్రంలో 65లక్షల మందికి పెన్షన్లు పంపిణీ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 3వేల రూపాయల పెన్షన్లు 4వేల రూపాయలుగా బకాయిలు కలుపుకొని 7 వేల రూపాయల పెన్షన్లు జులై మాసం నుండి పంపిణీ చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో గత ప్రభుత్వం 1976 కోట్ల రూపాయలు మాత్రమే ఇచ్చిందన్నారు.ఇప్పుడు రాష్ట్రంలో 65లక్షల మందికి 4వేల400 కోట్ల రూపాయలు పెన్షన్లు ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీ సోమవారం ఉదయం 6 గంటల నుండి గంటలనుండి ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీ ఈరోజు సాయంత్రానికి 90 శాతం పూర్తవుతుందని మంగళవారం నాటికి నూరు శాతం పంపిణీ పూర్తవుతుందని ఆయన తెలియజేశారు.రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీ ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా లబ్ధిదారులు ఇంటికికెళ్లి ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీ మూడు రోజుల్లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీ సోమవారం సాయంత్రానికి పూర్తి చేయాలని అధికారులు ఆదేశాలు ఇచ్చామన్నారు.రాష్ట్రంలో పండుగ వాతావరణంలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో మంత్రులు ప్రజాప్రతి నిధులు శాసనసభ్యులు అందరు కూడా ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారన్నారు. సోమవారం ఉదయం 6 గంటలకు సంఘం మండలం సిద్ధిపురం వీవర్స్ కాలనీ వీవర్స్ కాలనీలో పెన్షన్ పంపిణీ చేశామన్నారు. అనంతరం అనంతరం ఏఎస్పేటలోని హసనాపురం చిరమన గ్రామాల్లో పంపిణీ చేశామన్నారు.అనంతరం ఆత్మకూరు మున్సిపాలిటీలో ఆత్మకూరు రూరల్ మండలంలోని ఆత్మకూరు రూరల్ మండలంలోని బట్టేపాడు గ్రామంలో పెన్షన్లు పంపిణీ చేశామన్నారు.చేజర్ల మండలంలోని ఎస్సీ కాలనీలో బోడిపాడు ఎస్టి కాలనీలో పెన్షన్ పంపిణీ చేశామన్నారు.అనంత సాగరం మండలంలోని సోమశిల అనంతసాగరం గ్రామాల్లో మర్రిపాడు మండలం మర్రిపాడు మండలం మర్రిపాడు మరియు డి.సి.పల్లి గ్రామాలలో పెన్షన్లు పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి జిల్లా పరిషత్ సీఈఓ కన్నమ నాయుడు ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మధులత తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందించడం లక్ష్యం

**-డాక్టర్ మామిడి రత్నమోహన్ - డాక్టర్ మోహన్ రావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా వైద్య ఉచిత శిబిరం**



**ఇబ్రహీంపట్నం జులై 01(వార్తా ప్రభ ప్రతినిధి):-**ఇబ్రహీంపట్నంలోని డాక్టర్ మోహన్ రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ ట్రామా సెంటర్ నందు డాక్టర్ మోహన్ రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ ట్రామా సెంటర్ వారి ఆధ్వర్యంలో ఆదివారం గుండె ఎముకల వ్యాధుల వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి డాక్టర్ మామిడి శీతారామారావు(ఎంబిబిఎస్, డిఎన్బి సర్జన్) అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం నాయకులు జంపాల సీతారామయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపాల సీతారామయ్య మాట్లాడుతూ డాక్టర్ మోహన్ రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ ట్రామా సెంటర్ ఇబ్రహీంపట్నం వారు నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం లోని సేవల్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. డాక్టర్ మోహన్ రావు మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవలకు అభినందనలు తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ మామిడి రత్నమోహన్రావు మరియు కార్డియాలజిస్ట్ డాక్టర్ తబీష్ సయ్యద్ రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈసీజీ ఆర్ బి ఎస్, క్రియేటిన్ హెచ్ పి ఎ ఐ సి ఎక్సరే ఆర్ఎండి తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పట్ల కామేశ్వరరావు,వేద ప్రజాసంఘాల నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె పల్లవి, ఎస్ పూర్ణిమ, శ్రావ్య, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ని అన్ని రకాల వ్యాపారస్తుల సమస్యలు పరిష్కరించండి

**- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మంత్రి నారా లోకేష్ కి విన్నవించిన దూండి రాకేష్ విజ్ఞప్తి**



**విజయవాడ పశ్చిమ జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ ని ఉండవల్లి లోని వారి నివాసంలో కలిసిన తెదేపా రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు దూండి రాకేష్ సోమవారం కలిశారు. రాష్ట్రంలోని,విజయవాడ వ్యాపారస్తుల సమస్యల గురించి వారికి వివరించడం జరిగింది. ముఖ్యంగా వ్యాపార సంస్థలను అడ్డంపెట్టుకుని మాజీ మంత్రి వెల్లంపల్లి చేసిన అఘాయిత్యాలని వ్యాపారస్తులను బెదిరించిన విధానాన్ని వారికి వివరించడం జరిగింది. రాష్ట్రంలో వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరారు. దానికి స్పందించిన మంత్రి నారా లోకేష్ విజయవాడ లోని వ్యాపారస్తులందరూ టీడీపీ ప్రభుత్వంలో స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటామని పెట్టుబడుల కోసం పాలసీని తీసుకువచ్చి వారి సమస్యలను నేరుగా తెలుసుకుని తీర్చే విధానాలని తీసుకొస్తామని...అలానే టిడిపి ప్రభుత్వం వ్యాపారస్తులకు ఎప్పుడూ అండగా ఉంటుందని లోకేష్ హామీ ఇచ్చారు.

# పింఛన్ పంపిణీలో పాల్గొన్న టిడిపి మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బళ్ళ రాజు.



**కలిదిండి జులై 1 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా,కలిదిండి మండలం,మట్టగుంట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కైకలూరు నియోజకవర్గ పెద్దాయన - శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సూచనలతో " సామాజిక వ్యక్తిగత భద్రత పింఛన్లు " పంపిణీ చేస్తున్న సచివాలయం స్టాఫ్, అంగన్వాడీ టీచర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బళ్ళ రాజు టిడిపి నాయకులు మందపాటి పెంటయ్య ,టిడిపి నాయకులు గరికిముక్కల అమ్మిరాజు, టిడిపి నాయకులు చాబత్తుల మత్తయ్య, చిన్నం రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

# సురభి రవీందర్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భాస్కర్ రెడ్డి



**కూకట్ వల్లి, జూలై 1(వార్తాప్రభ):**తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు జన్మదినం సందర్భంగా సోమవారం మరి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ బిజెపి నాయకులు వై.భాస్కర్ రెడ్డి. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున రెడ్డి, స్థానిక బిజెపి నాయకులు కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజం తోనే దేశాభివృద్ధి సాధ్యం - మంత్రి కొల్లు





**మచిలీపట్నం జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆరోగ్యవంతమైన సమాజంతోనే దేశ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, అందువల్ల ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సోమవారం బందరు మండలం పోతేపల్లి గ్రామంలో మంత్రి జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి స్టాప్ డయేరియా క్యాంపెయిన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో స్టాప్ డయేరియా క్యాంపెయిన్ పోస్టర్లు జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి ఏడాది వర్షాకాలం సీజన్ ముందు కాలువలలో కొత్తనీరు చెత్తాచెదారం కొట్టుకు వచ్చి నీటి కాలుష్యంతో డయేరియా ప్రబలుతుందని, ముందు జాగ్రత్తగా ప్రభుత్వం డయేరియా నివారణకు, తగిన అవగాహన కల్పించి ప్రజలను చైతన్యవంతం చేయడానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్టాప్ డయేరియా ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహిస్తోందన్నారు. తాగునీటి వనరులు క్లోరినేషన్ బ్లీచింగ్ చేపట్టాలని అధికారులకు సూచించారు. కాచిన నీటిని తాగాలని, ఈ విషయాలపై కరపత్రాలు పోస్టర్లు ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీలు పీహెచ్సీలు ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రిలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు ఉచితంగా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం విద్య వైద్యంపై అధికంగా ఖర్చు చేస్తుందని, ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం కోసం, మాతృ మరణాలు తగ్గించి, గర్భవతులకు శిశువులకు పోషకాహారం అందిస్తున్నదని ఉన్నారు. గతంలో తమ ప్రభుత్వం హయాంలో మండలంలో చిన్నాపురం తాళ్లపాలెం లలో పీహెచ్సీలు ఏర్పాటు చేసిన విషయం మంత్రి గుర్తు చేశారు. ఏఎన్ఎంలు ఆశాలు ప్రతి ఇంటిని సందర్శించి అవగాహన కల్పిస్తారన్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జూలై 1 నుంచి ఆగస్టు 31 వరకు చేపట్టిన "స్టాప్ డయేరియా"క్యాంపెయిన్ లో భాగంగా ఈరోజు డయేరియా నివారణ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. తాగునీటి వనరులు ఓవర్ హెడ్ ట్యాంకులు పరిశుభ్రం చేయాలని, పైప్ లైన్ లీకేజీ అరికట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. పైప్లైన్ లీకేజీలు ఎక్కడైనా ఏర్పడితే పంచాయతీ సిబ్బంది దృష్టికి తేవాలని కలెక్టర్ సూచిస్తూ వెంటనే తగిన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందన్నారు. అంగన్వాడీల్లో ఓఆర్ఎస్ ద్రావణం తయారీ పై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారన్నారు. డయోరియా పట్ల నిర్లక్ష్యం వహించవద్దని, ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జె గీతాబాయి, ఆర్డిఓ ఎం వాణి, ఆర్డబ్ల్యూఎస్ జిల్లా అధికారి టి. శివ ప్రసాద్, రూరల్ నాయకులు బండి రామకృష్ణ, కుంచె దుర్గా ప్రసాద్, గోపు సత్యనారాయణ, మాదివాడ రాము, తిరుమల రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవిద్యాంజలి హైస్కూల్ లో పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి చేతులు మీదుగా ఉచిత యూనిఫాం పంపిణీ




**విజయవాడ పశ్చిమ జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నూతన విద్యాసంవత్సరం ప్రారంభం సందర్భంగా శ్రీవిద్యాంజలి విద్యార్థులకు సోమవారం ఉదయం వించిపేటలో గల శ్రీవిద్యాంజలి హైస్కూల్ ఆవరణలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే యలమంచిలి సుజనా చౌదరి చేతులమీదుగా ఉచిత యూనిఫాం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 225 మంది విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేసినట్లు ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ విద్యార్థులు చక్కని క్రమశిక్షణ తో సంస్కారవంతమైన విద్య అభ్యసించాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం పుప్పాల శ్రీనివాసరావు తో మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత భావాలను అలవరచుకునే విధంగా వారిని తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. సభానంతరం సుజనా చౌదరి కి ఆత్మీయసత్కారం ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు చేతులు మీదుగా ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ హాజరైయ్యారు. అలాగే ఖదీర్ , బీజేపీ నాయకులు అడ్డూరి శ్రీరామ్ ,ఎస్ కే సలీం తదితరులు పాల్గొన్నారు.

# తెల్లారింది లెగండోయ్... తెదేపా ప్రభుత్వం పెంచిన పింఛన్లు అందుకొండోయ్

■ విసుగు విరామం లేకుండా పండుగలా పింఛన్లు పంపిణీ చేసిన సిబ్బంది



**విజయవాడ పశ్చిమ జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ లో తెదేపా ప్రభుత్వం చేపట్టిన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పండుగలా సిబ్బంది విసుగు విరామం లేకుండా లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. తెల్లారింది లెగండోయ్...అంటూ గుమ్మం ముందుకే వచ్చిన సిబ్బంది పింఛన్లు అందించడం అదీనూ... మూడునెలల రూ 3 వేలు కలిపి ఇవ్వడంతో లబ్ధిదారుల్లో నిజంగా పండుగ వాతావరణం నెలకొంది. తెదేపా ప్రభుత్వం లక్ష్యం నెరవేర్చడానికి వరుణ దేవుడు కూడా సహకారాన్ని అందించారని గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానకూడా తెలిపివ్వడంతో సోమవారం పింఛన్లు పంపిణీ విషయం లో ప్రభుత్వ అధికారుల లక్ష్యం నెరవేరిందనే చెప్పొచ్చు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని చాలా వరకూ కొండప్రాంతాల్లో ఉన్న లబ్ధిదారులక్కూడా వందలాది మెట్లు ఎక్కి దిగి పింఛన్లు పంపిణీ చేశారు. ఐతే పలు డివిజనులో పింఛన్లు పంపిణీ లో తెదేపా నాయకులు కూడా భాగస్వామ్యం కావడం వైసీపీ నాయకులకు మింగుడు పడలేదు. 132 వ సచివాలయంలో అడ్మిన్ కార్యదర్శి కుమార్ రాజా ఆధ్వర్యంలో సచివాలయంలో సిబ్బంది చేసిన టీమ్ వర్క్ కి లబ్ధిదారులు నుండి ప్రశంశల జల్లులు కురిపించారు. మహిళా సిబ్బంది ఎంతో ఓర్పు తో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐతే మాట మాటకి గత ప్రభుత్వం లో ""సర్వర్ డౌన్ "" సమస్యలు తలెత్త కుండా లబ్ధిదారులకు పడిగాపులు లేకుండా పింఛన్లు పంపిణీ జరగడం హర్షణీయమే...

# అజిత్ సింగ్ నగర్ మదర్సాలో బాలిక మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

■ న్యాయం జరిగే వరకూ అండగా ఉంటానని హామీ ఇచ్చిన అల్తాఫ్ రజా



**ఇబ్రహీంపట్నం జూలై 01(వార్తా ప్రభ ప్రతినిధి):-** విజయవాడ అజిత్ సింగ్ నగర్ మదర్సాలో కరిష్మా మృతిపై ఎన్నో అనుమానాలు ఉన్నాయని, నిజానిజాలు వెలికి తీయాలని కోరారు ముస్లిం పర్సనల్ లో బోర్డు రాష్ట్ర అధ్యక్షులు అల్తాఫ్ రజా. మృతి చెందిన బాలిక తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు తమకు అండగా నిలవాలని, బాలిక మృతిపై పూర్తి విచారణ జరిపించాలని అండగా ఉండాలని కోరుతూ ఆదివారం రాత్రి అల్తాఫ్ రజాను కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 6 గంటల సమయంలో తమ పాపకు అనారోగ్యంగా ఉందని హాస్పిటల్ కి తీసుకు వెళ్తున్నామని మదర్సా నిర్వాహకులు ఫోన్ చేశారని తెలిపారు. వెంటనే తాము గుడివాడ నుంచి బయలుదేరామని విజయవాడలో ఉన్న తమ బంధువులను అక్కడికి పంపామని తెలిపారు. అంబులెన్స్ లో తీసుకొస్తామని చెప్పి మదర్సా నిర్వాహకుడి కారులో బాలికను హాస్పిటల్ కు తీసుకువచ్చారని, బాలికను పరీక్షించిన డాక్టర్లు బాలిక మృతి చెంది అప్పటికే 8 నుంచి 10 గంటలు అయి ఉంటుందని చెప్పారన్నారు. కానీ మదర్సా నిర్వాహకులు మాత్రం హాస్పిటల్ కి తీసుకువచ్చేటప్పుడు బాలిక సజీవంగా ఉన్నట్లు అబద్ధాలు చెప్పడం ఎన్నో అనుమానాలకు తావిస్తుందన్నారు. ముందు రోజు రాత్రి మదర్సా నుంచి అరుపులు వినిపించాయని చుట్టుపక్కల వాళ్ళు చెప్పినట్లు వాపోయారు. మరో ముఖ్య విషయం బాలిక ను ముందు రోజే తోటి విద్యార్థులతో కాకుండా వేరే గదికి తరలించారని, సహ విద్యార్థినులు అడిగితే వారి తల్లిదండ్రులు వస్తే పంపినట్లు చెప్పినట్లు సమాచారం తెలిసిందన్నారు. తమ పాప బట్టలు, పుస్తకాలు మాయం అయ్యాయని, సిసి ఫుటేజీ కూడా పోలీసులు మాయం చేశారని, ఎలాంటి చర్యలు తీసుకోకుండా మదర్స నిర్వాహకులు బయట స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కూతురికి జరిగిన అన్యాయం మరో ఏ అమ్మాయికి జరక్కుండా ఉండేందుకే న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. అల్తాఫ్ రజా మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఇలాంటి మదర్సాలపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, అజిత్ సింగ్ నగర్ మదర్స బాలిక మృతి సంఘటనపై ఎన్నో అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందన్నారు. ఈ సంఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ అండగా నిలుస్తామని అవసరమైతే ఈ సంఘటనపై రాష్ట్ర హోంమంత్రి, డీజీపీ, గవర్నర్లను సైతం కలుస్తామన్నారు. ఈ సంఘటనపై ప్రజాసంఘాలు గళమెత్తాలని బాలికకు న్యాయం జరిగే వరకూ ప్రతి ఒక్కరు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

# మొక్కుబడిగా బటన్ నొక్కే ముఖ్యమంత్రిలా కాకుండా భరోసా నిచ్చే ముఖ్యమంత్రిగా...... చంద్రబాబు నాయుడు ని ఆదర్శంగా తీసుకోని జగన్ బుద్ధి తెచ్చుకోవాలి

**-రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్**



**విజయవాడ పశ్చిమ జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మొక్కుబడిగా బటన్ నొక్కే ముఖ్యమంత్రి కాకుండా మక్కువతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని ఆదర్శంగా తీసుకొని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలని రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్ అన్నారు. అభివృద్ధికి, సంక్షేమానికి చిరునామా చంద్రబాబు నాయుడు పాలన సాగుతోందని ఎమ్. ఎస్ బేగ్ అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో 38వ డివిజన్ కుమ్మరిపాలెం సెంటర్ నందు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కూటమి నాయకులతో కలిసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ పాల్గొన్న సందర్భంగా ఆయన పై విదంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అబ్దుల్ సత్తార్ , సురభి బాలు, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పెంపుతో అవ్వ తాతలకు భరోసా

**- మైలవరం ఎమ్మెల్యే వసంత**

**-ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ**



**ఇబ్రహీంపట్నం, జూలై 1 (వార్తా ప్రభ ప్రతినిధి):-** పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా టీడీపీ మహాకూటమి ఇచ్చిన మాట ప్రకారం పింఛను సొమ్మును పెంచి లబ్ధిదారులకు పంపిణీ చేస్తుందని మైలవరం శాసనసభ్యుడు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. మండల పరిధిలోని గుంటుపల్లి, ఇబ్రహీంపట్నం, కొండపల్లిలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఎమ్మెల్యే వసంత సోమవారం పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి పెంచిన పింఛను సొమ్మును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛను సొమ్మును లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇది పూర్తిగా పేదల ప్రభుత్వమన్నారు. ఇబ్రహీంపట్నం మండల వ్యాప్తంగా 11 సచివాలయాల పరిధిలో 4879 మంది లబ్ధిదారులకు రూ. 3.29 కోట్లు పింఛను సొమ్ము పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తొలి మాసం నుంచే ఎన్నికల హామీల అమలుకు ఎన్డీయే మహాకూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లు పింఛను పెంపును ఏప్రిల్ నుంచే అమలు చేశామన్నారు. పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు పేదల తరఫున కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల గాంధీ, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నూతులపాటి బాల కోటేశ్వరరావు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీలో పాల్గొన్న టిడిపి నాయకులు ముదిగొండ శివ



**విజయవాడ పశ్చిమ జూలై 1: (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక భవానిపురంలోని 130 సచివాలయం పరిధిలో సోమవారం ఉదయం జరిగిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ముదిగొండ శివ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో తమ వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా ముదిగొండ శివ మాట్లాడుతూ వృద్ధాప్య ,వితంతు, వికలాంగ, తదితర పింఛన్ల పంపిణీ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గొప్ప మనసు ప్రదర్శించారని అన్నారు. ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసిన రీతిలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్లను 3000 నుంచి 4000 రూపాయలకు పెంచడంతోపాటుగా ఏప్రిల్, మే, జూన్ నెలలకు పెంచిన మొత్తాన్ని కూడా కలిపి ఈ నెలలో 7000 రూపాయలు చొప్పున పింఛన్లను లబ్ధిదారులకు అందజేయడం గొప్ప విషయం అని కొనియాడారు. పెన్షన్లు తీసుకున్న ప్రతి ఒక్కరూ చంద్రబాబును, ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కేసన రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవదాయ ధర్మదాయ శాఖ ఆనం కు ఘన స్వాగతం



**అనుమసముద్రంపేట జులై 01 (వార్తాప్రభ)** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిగా ఆనం రామనారాయణ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా ఏఎస్ పేట మండలానికి రావడంతో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. మండలంలోని హసనాపురం చిరమణ ఏఎస్పేట గ్రామాలకు విచ్చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని శాలువాలు కప్పి బొకేలు పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు రాజవోలు సొసైటీ మాజీ చైర్మన్ కాటంరెడ్డి నరసింహారెడ్డి నంది వివేకానంద రెడ్డి కంచర్ల శ్రీహరి నాయుడు షేక్ జిలాని షేక్ షబ్బీర్ అల్లంపాటి మాధవరెడ్డి కల్లూరు రవీంద్ర రెడ్డి వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'స్టాప్ డయేరియా కాంపెయిన్' కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీ నీలి సుమన్



**కలిదిండి జులై 1 (వార్తా ప్రభ)** 'స్టాప్ డయేరియా కాంపెయిన్' కార్యక్రమాన్ని ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి గ్రామ పంచాయతీలో ప్రారంభించిన డాక్టర్ జాహ్నవి మరియు ఎంపీటీసీ నీలి సుమన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డయేరియా వ్యాధి పట్ల ప్రజలను అప్రమత్తం చెయ్యాలని సూచించారు. స్టాప్ డయేరియా కాంపెయిన్ కార్యక్రమంలో అంగన్వాడీ చిన్నారులకు, మహిళలకు ఓ.ఆర్.ఎస్ పాకెట్స్, జింక్ సాచెట్స్ పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ సూపర్వైజర్, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ




**దుండిగల్ జూలై 1 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ పరిధి మల్లంపేట్ 26వ వార్డులోని కెవీఆర్ వ్యాలీ కాలనీలో రూ. 25 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. అనంతరం వార్డులో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తామని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. వర్షాకాలం నేపథ్యంలో నిర్మాణ పనుల్లో జాప్యం లేకుండా పూర్తి చేయాలని నాణ్యతలో రాజీ పడొద్దు అని వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, పి.ఎన్.బి కాలనీ ప్రెసిడెంట్ లక్ష్మా రెడ్డి, కాలనీ సభ్యులు సురేష్, లక్ష్మి నారాయణ, సునీల్ కుమార్, ఉదయ్, కృష్ణా రావు, మహేష్, వెంకట్, దినాకర్, కిరణ్ రెడ్డి, ప్రభాకర్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# అవ్వా తాత కళ్లల్లో ఆనందం చూస్తున్నాం



**పొదలకూరు జులై 01 (వార్తాప్రభ)** మండలంలోని ఆల్తుర్తి పంచాయతీలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమం తెల్లవారు జామున 6 గంటలకే ప్రారంభమైంది. అవ్వా తాత కళ్లల్లో ఆనందం వెల్లివిరిసింది. ఇంటి తలుపు తట్టి మరీ రూ. 7వేలు ఫించను టిడిపి నాయకులు సచివాలయ సిబ్బందితొ కలిసి అందచేశారు. మా ఇంటి వద్దకు వచ్చి ఫించను ఇవ్వడం నిజంగా చాలా సంతోషంగా ఉందని లబ్ధిదారుల తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఫించన్ల పంపిణీ ఏప్రిల్ మే జూన్ నెలకి సంబంధించిన 3000 రూపాయలు మొత్తం కలిపి 7000 రూపాయలను అందించడం జరిగింది. ఈ ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు టిడిపి నాయకులు అట్ల దయాకర్ రెడ్డి దాచేపల్లి సుబ్బారావు కొల్లి బోయిన శీనయ్య, పర్చూరు దశయ్య, ఉప్పలమర్తి ప్రభాకర్ రెడ్డి, చెన్నూరు కృష్ణారెడ్డి నక్కల ప్రదీప్ హజరత్, ప్రసాద్ శివనారాయణ పాల్గొన్నారు.

# పేదల సామాజిక భద్రతకు ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా జిల్లావ్యాప్తంగా పండగలా పెన్షన్ల పంపిణీ

- ఓ మంచి కార్యక్రమంలో భాగస్వాములు కావడం ఆనందంగా ఉంది
- శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, కలెక్టర్ డాక్టర్ జి.సృజన





**విజయవాడ పశ్చిమ జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పేదలకు అండగా నిలిచేందుకు.. సమాజంలోని వివిధ వర్గాల సామాజిక భద్రత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెంచిన పెన్షన్ల మొత్తం పంపిణీ కార్యక్రమం సోమవారం జిల్లావ్యాప్తంగా పండగలా సాగింది. ఉదయం ఆరు గంటలకే కార్యక్రమం ప్రారంభం కాగా.. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఇతర ఉద్యోగులు తమకు మ్యాపింగ్ చేసిన లబ్ధిదారులకు నగదును వారి ఇళ్లవద్దే అందించారు. జులై నెల పింఛను రూ. 4 వేలతో పాటు ఏప్రిల్, మే, జూన్‌లకు సంబంధించిన రూ. 3 వేల అరియర్స్‌తో కలుపుకొని వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు తదితరులకు రూ. 7 వేలు చొప్పున అందించారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజనతో పాటు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్, తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు, నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి), విజయవాడ తూర్పు శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు తమతమ నియోజకవర్గాల్లో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల జీవన ప్రమాణాలను పెంచాలనే ఉద్దేశంతో పెంచిన పెన్షన్ మొత్తాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేదల అభ్యున్నతికి ఇంత మంచి కార్యక్రమాన్ని అమలుచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ చంద్రబాబు నాయుడు గారికి ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.

**ఓ మంచి కార్యక్రమంలో భాగస్వామ్యం ఆనందాన్నిస్తోంది: కలెక్టర్ జి.సృజన**

గౌరవ శాసనసభ్యులతో కలిసి కలెక్టర్ సృజన.. సోమవారం ఉదయం మైలవరం, విజయవాడ తూర్పు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గాల పరిధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. జక్కంపూడి కాలనీ, ఫకీర్ గూడెం, గిరిపురం ప్రాంతాల్లో లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ మొత్తాన్ని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పెంచిన పెన్షన్ మొత్తాన్ని సరైన విధంగా లబ్ధిదారులకు అందించడం జరుగుతోందని.. ఇంతమంచి కార్యక్రమంలో భాగస్వామ్యం ఆనందాన్నిస్తోందని పేర్కొన్నారు. జిల్లాలో 2,35,477 మంది పెన్షన్‌దారులకు రూ. 160.53 కోట్ల మేర మొత్తాన్ని అందించే కార్యక్రమాన్ని ఉదయం ఆరు గంటలకే ప్రారంభించడం జరిగిందని.. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన గౌరవ ప్రజాప్రతినిధులు, ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా అధికార యంత్రాంగానికి అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ సృజన పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శుభ్రతతోనే అతిసార నిర్మూలన సాధ్యం

- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్



**ఇబ్రహీంపట్నం జూలై 01(వార్తా ప్రభ ప్రతినిధి):** –శుభ్రత, నాణ్యమైన నీటి సరఫరాతోనే అతిసార వ్యాధి (డయేరియా) నిర్మూలన సాధ్యమని మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ తెలిపారు. అతిసార వ్యాధి నిర్మూలన ప్రచార కార్యక్రమం–2024లో భాగంగా కొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. అతిసార వ్యాధి నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించే పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ అతిసార ఇప్పటికీ దేశంలో ముఖ్యమైన ప్రజారోగ్య సమస్యగా ఉందన్నారు. ఎంతోమంది పిల్లలు అతిసార వ్యాధి వల్ల బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అతిసార వ్యాధిని పూర్తిగా అరికట్టడానికి విద్య, వైద్య, గ్రామీణ నీటి సరఫరా, మున్సిపాలిటీ, తదితర శాఖల సమన్వయం ఎంతో అవసరమని తెలిపారు. అతిసార వ్యాధి ఏ విధంగా వ్యాపిస్తుందో ప్రజలందరికీ తెలియపరిచేలా అవగాహన కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహించాలన్నారు. చికిత్సకు అవసరమైన మాత్రలు, మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఒఆర్ఎస్ ప్యాకెట్లు, విటమిన్ మాత్రలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే తల్లిదండ్రులకు ఈ వ్యాధి గురించి అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఉపయోగించే నీరు సురక్షితమైనదిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బందితో పాటు, ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వండి

- మేడ్చల్ డీఈఓ కు టీడబ్ల్యూజే ఎఫ్ విజ్ఞప్తి



**కుత్బుల్లాపూర్ జూలై 1 (వార్తాప్రభ)** : ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ, చాలీ చాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న జిల్లాలోని ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారి(డీఈఓ)ను కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ జిల్లా ప్రతినిధి బృందం సోమవారం డీఈఓ విజయకుమారిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ కార్యక్రమాలను, పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళేది, క్షేత్రస్థాయిలో సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసేది జర్నలిస్టులే అని, ఒక రకంగా అటు ప్రభుత్వంతో ఇటు ప్రజలతో ఉంటూ సర్వీసు చేస్తున్న జాబితాలో జర్నలిస్టులు ఉంటారని, జిల్లాలో అలాంటి చాలా మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందుల వల్ల తమ పిల్లలను చదివించుకోలేక పోతున్నారని వారు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం పెద్ద ఎత్తున గురుకులాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తోందని, జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు గురుకుల పాఠశాలల్లో ప్రత్యేక కోటా కింద అడ్మిషన్లు కల్పించాలని కోరారు. అదే సమయంలో జిల్లాలోని అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ ఇప్పించేలా సర్క్యులర్ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. డీఈఓ ను కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, జిల్లాకు చెందిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యావాపురం రవి, జిల్లా కోశాధికారి బెలిదె అశోక్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ యంపల్లె పద్మారెడ్డి, కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు గడ్డమీది అశోక్, కార్యదర్శి పి.శంకర్, కోశాధికారి అంగూరు గోవిందరావు, ప్రచార కార్యదర్శి సంజీవకుమార్ తదితరులున్నారు.

# పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్!!!



**మచిలీపట్నం జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సోమవారం సాయంత్రం పెడన మండలం చెన్నూరు పంచాయతీ తాళ్ళచెరువు గ్రామంలో మాదిరెడ్డి దుర్గమ్మకు (75 సం.) ఆమె ఇంటి వద్దనే వృద్ధాప్య పింఛన్ 7వేల రూపాయల నగదును జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అందజేశారు. అలాగే చేవేంద్రపాలెం గ్రామంలో ఉచ్చుల భాస్కరరావుకు (73 సం.) కొండేటి పద్మావతికి(80 సం.) వారి ఇంటి వద్దనే ఒక్కొక్కరికి 7 వేల రూపాయలు చొప్పున పింఛన్ నగదును జిల్లా కలెక్టర్ అందజేశారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఎం వాణి, ఎంపీడీవో పి రెడ్డయ్య ఆర్ఐ మణికుమార్, సంక్షేమ కార్యదర్శి లతీఫ్ ఉద్దీన్ షరీఫ్, సర్వేయర్ ఆరిఫ్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరి, వీఆర్వో యోధ వీఆర్ఏ శివకుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాలలో అక్షరభ్యాసం!!!





**మచిలీపట్నం జులై 1 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం సోమవారం స్థానిక పదో డివిజన్ సుకర్లాబాదు విద్యార్థులకు విద్యా సంవత్సరం ఆరంభం సందర్భంగా నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాలలో అక్షరాభ్యాసంను ఘనంగా నిర్వహించారు. ఉదయం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల మధ్య అక్షరాభ్యాసం వేడుక ప్రారంభమయ్యాయి. ప్రధానోపాధ్యాయురాలు ధార సీతామాలక్ష్మి సరస్వతీదేవి పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం విద్యార్థులకు అక్షరాభ్యాసం చేసారు. ఈ కార్యక్రమం వేద పండితుల ఆశీర్వచనాలతో మొదలైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధార సిత మహాలక్ష్మి మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం పాఠశాలలో ప్రతి సంవత్సరం సరస్వతీ దేవి పూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం పిల్లలకు విద్యాభ్యాసం చేస్తామని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు మన సంస్కృతి ,సాంప్రదాయాన్ని తెలియచేయటం నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాల యొక్క ప్రత్యేకత అని కొనియాడారు. విద్యార్థులలో చిన్నతనం నుండే సాంప్రదాయాలతో పాటు క్రమశిక్షణ కూడిన విద్యను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయురాలు లంక సునీత మాట్లాడుతూ అక్షరాభ్యాసం ప్రతి సంవత్సరం పాఠశాలలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. హిందూ సాంప్రదాయంలో అక్షరాభ్యాసానికి చాలా ప్రత్యేకత ఉందని అన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత తో కూడిన విద్యాభ్యాసం నెల్లూరు రవీంద్ర భారతి పాఠశాల విద్యార్థులకు నేర్పుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు శాంత కుమారి, అశ్విన్, అరుణ తదితరులు పాల్గొన్నారు

# 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వండి – ఏం.సి.సి. ఐ(యు)–డిమాండ్



**శేరిలింగంపల్లి,జూలై 1 (వార్తాప్రభ):** మియాపూర్ ప్రభుత్వ భూముల్లో గత 30 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పరుచుకొనిఉంటున్న పేద ప్రజలకు ఇళ్ళకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఎంసీపీఐ(యు) ఆద్వర్యంలో రంగారెడ్డి కలెక్టర్ ఆఫీసు ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుతుడుం అనిల్ కుమార్ హాజరై మాట్లాడుతూ మియాపూర్ ప్రభుత్వ భూముల్లో గత 30 సంవత్సరాలుగా నివాసాలు ఏర్పరుచుకొని ముజఫర్ అహ్మద్ నగర్లో ఉంటున్నపేద ప్రజల ఇళ్ళకు గత నెల 27 నుండి హెచ్ఎండీఏ అధికారులు ఖాళీ చేయాలని నోటీసులు ఇవ్వడం అన్యాయమన్నారు. పెద్ద భూభకాసురులను వదిలి పేద వాళ్లకు నోటీసులు ఇచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం సరైన పద్ధతి కాదనిప్రజాపాలన అంటే ఇదేనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నోటీసులను తక్షణమే ఉపసహరించుకొని వారి ఇళ్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. పార్టీ మియాపూర్ డివిజన్ కార్యదర్శి పల్లె మురళి మాట్లాడుతూ.. భూభాకాసురులు, కబ్జాదారుల పై గతంలో అనేక ఫిర్యాదులు చేశామని వాటిని కనీసం పట్టించుకోని అధికారులు పేదలపై ఉక్కుపాదం మోపే ప్రయత్నం చేయడం తగదన్నారు. మియాపూర్ ప్రాంతంలో అనేక సంవత్సరాలు గా ఉంటున్న పెద ప్రజల బస్తీల జోలికి వొస్తే ఎంసీపీఐ(యు) రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామనిహొ అదే విధంగా వాళ్లు ఇచ్చినహొ నోటీసులకు చట్టపరంగా ఎదుర్కొంటామన్నారు. అనంతరం కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చామని వారు సానుకూలంగా స్పందించి స్థానిక తహసీల్దార్‌హొకు సమస్యని రిఫర్ చేశారన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ కార్యవర్గ సభ్యులు కుంభం సుకన్య,తుకారాం నాయక్,మహిళా సంఘ నాయకుల అంగడి పుష్ప,అనితా శివాని,సుల్తాన్ బేగం,రజియా బేగం,పార్టీ నాయకులు చందర్, కె.వెంకటేష్,కే.సుభాష్,స్థానిక బస్తి ప్రజలు పాల్గొన్నారు.

## కొత్త చట్టాలు అమలుపై అవగాహన కల్పిస్తున్న కైకలూరు రూరల్ ఎస్సై టి రామకృష్ణ



**కైకలూరు జూలై 1 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, పల్లెవాడ గ్రామం మరియు ఆలపాడు గ్రామాలలో పర్యటించి, గ్రామస్తులు గ్రామ పెద్దలతో సమావేశాలు ఏర్పాటు చేసి నేటి నుంచి యావత్ భారతదేశం నందు మూడు కొత్త చట్టాలు అమలులోకి వస్తున్నందువలన వాటి గురించి కైకలూరు రూరల్ ఎస్సై టి రామకృష్ణ జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు పల్లెవాడ గ్రామం నందు, మరియు ఆలపాడు గ్రామం నందు ఐపీసీ, సి ఆర్ పి సి, ఐ ఈ ఏ అలవాటు ప్లేసులో బీఎన్ఎస్, బి ఎన్ ఎస్ ఎస్, బి ఎస్ ఏ అనబడు చట్టాల అమల లోకి వచ్చిన విషయం గురించి గ్రామాలలో సభ ఏర్పాటు చేసి గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై టీ రామకృష్ణ, కైకలూరు రూరల్ పోలీస్ సిబ్బంది, పల్లెవాడ గ్రామ పెద్దలు, గ్రామస్తులు, ఆలపాడు గ్రామ పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎన్నాళ్లకు ఎన్నో ఏళ్లకు పద్మశాలి వీధిలో బీసీలు సంబరాలు



**విస్సన్నపేట,జూలై 1 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో టిడిపి రాష్ట్ర నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు అలియాస్ బద్దె టిడిపి బిజెపి జనసేన శ్రేణుల మధ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉప ముఖ్యమంత్రి వర్యులు కే పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఎన్డీఏ ఆధ్వర్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన చారిత్రాత్మక హామీలను నిలుపుకునే దిశలో భాగంగా పింఛన్ 3000 నుంచి 4 వేలకు పెంచుతూ ఏప్రిల్ మే జూన్ మాసాలకు సంబంధించి మరొక 3000 కలుపుతూ 7000 రూపాయలు అందించడం సంతోషకరమన్నారు. పద్మశాలి వీధిలో బీసీ సామాజిక వర్గ ఆడపడుచులు వృద్ధులు వికలాంగులు చేనేత కార్మికులు కల్లుగీత కార్మికులు పక్షవాత పీడితులు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు 7000 తో పాటు స్వీట్ బాక్స్ మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందించిన లేఖను తీసుకొని పింఛన్ ముట్టినట్లుగా ధ్రువీకరణ పత్రం పై సంతకం చేసి తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. పద్మశాలి వీధిలో పద్మశాలి సామాజిక వర్గ పెద్ద మాజీ ఎంపీటీసీ పెండెం నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ఎప్పుడు ఎక్కడ కూడా ఈ విధంగా పింఛను అందించే విధానం అందులో అధికార పార్టీ సభ్యులు కూడా ఇంటి వద్దకు రావడం ఆప్యాయతగా పలకరించటం తీపి మాటతో పాటు పింఛన్ సొమ్ము 7000, వికలాంగులకు 6 ప్లస్ 3 తొమ్మిది వేలు స్వీట్ బాక్స్ తో అందించటం ఒక చరిత్ర అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత సీనియర్ నాయకులు మురుగుల ప్రసాద్ తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి వెంకట ముత్యం దంపతులు, మాజీ గ్రామ ఉప సర్పంచ్ దునకా సత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు పి వీరయ్య, పి భవనారాయణ, కేజీ స్వామి కొంగల శ్రీను గంజనబోయిన రమేష్ జమలయ్య దాయక వెంకటేశ్వరరావు, భారతీయ జనతా పార్టీ ఓబిసి మండల అధ్యక్షుడు సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సంబరంగా పింఛన్ల పండుగ



**విస్సన్నపేట,జూలై 1 (వార్తాప్రభ) :** చంద్రముఖి అంటూ ఒకపక్క.. అనకొండ అంటూ మరోపక్క.. వేదికలెక్కి ఎన్ని సెటైర్లు వేసిన బాబు వస్తాడు మా భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తాడు అని నమ్మి అఖిలాంధ్ర ప్రజానీకం కూటమి అభ్యర్థులకు అర్ధరాత్రి వరకు క్యూ లైన్ లో నిలుచొని తెలుగింటి ఆడపడుచులు సైతం ఓట్లు వేసి దీవించారు. జులై 1వ తేదీన గ్రామ వాలంటీర్లతో పని లేకుండా నవ్యాంధ్ర మూడవ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రివర్యులు జనసేన అధినేత కే పవన్ కళ్యాణ్ ల పలక రచనలో ప్రభుత్వపరంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీకి సూర్యోదయానికి ముందే స్వీట్ బాక్స్ తో పాటు ఇచ్చిన హామీ 4000 గడిచిన మూడు మాసాలకు చేసిన వాగ్దానంలో అనుగుణంగా మిగిలిన 3000 వెరసి 700 రూపాయలు అందిస్తూ ముఖ్యమంత్రి లేఖ పత్రాన్ని ఒక చేతితో మరొక చేతితో నమ్మకంగా డబ్బు ముట్టినట్లు తిరుగు రసీదు ఇటు ప్రభుత్వ అధికారులు అటు జనసేన టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు సానుభూతిపరులు గ్రామ గ్రామాన కొన్నిచోట్ల భాజా భజంత్రీలు మరి కొన్నిచోట్ల డిజె సాంగ్స్ తో బాబే మా బంగారు భవిష్యత్తుకు గ్యారెంటీ అంటూ ముద్ద మనోహర రమణీయమైన పాటలతో వీనులకు విందైన సంగీత సాహిత్యం మధ్య పింఛన్ల పంపిణీ జరగటం భూమి ఈనిందా ఆకాశం చిల్లులు పడిందా అని విస్సన్నపేట లో 1982లో జరిగిన విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు జరిపిన బహిరంగ సభలో అన్నట్లుగా ప్రజలు రోడ్లపైకి రావటం ప్రేమ ఆప్యాయత అనుబంధాలతో ఎన్డీఏ కూటమి సభ్యులు పింఛన్లు అందించడం తిరనాలు వాతావరణం సంతరించుకుంది. గ్రామ గ్రామాన ఎన్డీఏ గెలుపు కొరకు పని చేసిన నేతలు ఎన్నికల ముందు క్యాంపైన్ లో వచ్చిన విధంగా ఎన్నికలు అయిపోయాక పింఛన్ పంపిణీకి రావటం కొసమెరుపుగా చెప్పుకోవచ్చు.

# లయన్స్ సేవా కార్యక్రమాలు డాక్టర్స్ డే నంబర్ 1



**హనుమాన్ జంక్షన్,జూలై 1 (వార్తాప్రభ) :** డాక్టర్స్ డే సందర్భంగా సోమవారం హనుమాన్ జంక్షన్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాపులపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ముక్తిపూడి జాయస్ మంజూషాని , వీరవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వై కిరణ్మయి ని ఘనంగా సన్మానించారు. వైద్య వృత్తిలో పేద ప్రజలకు వారు చేస్తున్నటువంటి వైద్య సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ అధ్యక్షులు కళ్ళేపల్లి నారాయణరావు , కార్యదర్శి తమిరి ఎల్వి రమేష్ , అక్కినేని ఫణీంద్ర , చలసాని వెంకటేశ్వరరావు, నండూరి సత్య వేంకటేశ్వర శర్మ ,అక్కినేని రాఘవేంద్రరావు, మాకినేని శ్రీనివాసరావు, లయన్ తాడి రంగారావు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. కాగా హనుమాన్ జంక్షన్ లో ప్రసిద్ధి చెందిన డాక్టర్ దుట్టా రామచంద్రరావు ను బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ బళ్ళా లలితాంబ సత్కరించారు. అలాగే లయన్ , డాక్టర్ నడిమింటి బలరామకృష్ణ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేగిరెడ్డి బాలాజీ, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత



**కృత్తివెన్ను,జూలై 1 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండల ంలో కృత్తివెన్ను పంచాయతీ నందు అవ్వా తాతలకు,వారి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అందించడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చినట్లుగా పెన్షన్ను 3 నుంచి 4 వేల వరకు పెంచడం జరిగిందని,పెంచిన వెయ్యి రూపాయలు ఏప్రిల్ నెల నుంచి లెక్కలోకి వస్తున్నాయని, సీఎం చెప్పినట్లుగా తాము పెంచిన వెయ్యి రూపాయలను కూడా జత కలిపి మొత్తంగా 7000 రూపాయలను పింఛనుగా అందిస్తున్నామని ఎమ్మెల్యే కాగిత తెలిపారు. వికలాంగులు, అవ్వ తాతలు, మొదలైన పింఛనుదారులందరి కళ్ళల్లో ఆనందం వెల్లి విరిసిందని కృష్ణ ప్రసాద్ తెలిపారు. పెంచిన వెయ్యి రూపాయలను సంవత్సరానికి ?250 చొప్పున నాలుగు సంవత్సరాల వరకు పొడిగించుకుంటూ పోకుండా అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే సంపూర్తిగా అందిస్తున్న ఘనత ఒక్క టిడిపి మరియు ఉమ్మడి పార్టీలకే దక్కుతుందని గత ప్రభుత్వం మాదిరి కాదని ఎద్దేవా చేస్తూ ఈ సందర్భంగా గుర్తు చేశారు. వచ్చే నెల నుంచి ప్రతి ఒక్కరికి నాలుగు వేలు చొప్పున పింఛను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండలానికి చెందిన టీడీపీ,ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది. మండలంలో గల అన్ని పంచాయతీల్లోని గ్రామాల్లో ఉమ్మడి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పించన్ దారులకు పింఛన్ ను అందించే మహోన్నత కార్యక్రమంలో రెట్టించిన ఉత్సాహంతో నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ జిల్లా, జి కొండూరు మండలం, జి కొండూరు గ్రామంలోని చెరువు ఏరియాలో సోమవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ జి.కొండూరు మండల మాజీ కార్యదర్శి, అడ్వకేట్ పజ్జూరు రామకృష్ణ, నాయకులు వుయ్యూరు చంద్రశేఖర్, వుయ్యూరు వెంకటరమణ, చనుమోలు బాబు, పరికల ప్రవీణ్, నారాయణ, పజ్జూరు వెంకయ్య, వేములకొండ వెంకటేశ్వరరావు, తదితరులు.

–జి.కొండూరు,జూలై 1 (వార్తాప్రభ) :

# సంక్షేమరాజ్యానికి ఆద్యుడు చంద్రబాబు

● రాష్ట్ర టి.డి.పి. నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు

● రంగన్నగూడెంలో పండుగ వాతావరణంలో ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ల పంపిణీ



**హనుమాన్ జంక్షన్,జూలై 1 (వార్తాప్రభ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సంక్షేమ రాజ్యానికి శ్రీకారం చుట్టింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడే అని రాష్ట్ర టి.డి.పి. నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు దశ–దిశ నిర్దేశంతో గన్నవరం శాసనస భ్యులు యార్లగడ్డ వెంకట్రావుగారి ఆదేశాలతో ఈరోజు తెల్లవారుజామున కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది, ముఖ్య టి.డి.పి. నాయకులు పండుగ వాతావరణంలో ఇంటింటికి స్వయంగా వెళ్ళి ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ లను అందచేశారు. ఈ కార్యక్రమంలో తొలుత గ్రామ ప్రముఖులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరు లక్ష్మీనారాయణ, ఎం.పి.సి.ఎస్. అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు చేతులమీదుగా వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పెన్షన్ లను లబ్దిదారులకు అందజేశారు. అనంతరం ఎన్నికల్లో చెప్పిన విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట నిలబెట్టుకుని పెన్షన్ ను రు.4000 లకు పెంచటమే కాకుండా ఏప్రిల్, మే, జూన్ మాసాలకు సంబంధించి రు.1,000 కలిపి ఈరోజు ప్రతి లబ్దిదారునికి రు.7,000 లు ఇచ్చిన సందర్భంగా కృతజ్ఞతగా గ్రామ కూడలిలోని ఎన్.టి.ఆర్. విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎన్.టి.ఆర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి చంద్రన్నకు జేజేలు పలికారు. ఈ సందర్భంగా రంగన్నగూడెం నుంచి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... పేదింటి పెద్ద కొడుకు చంద్రన్న ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పెన్షన్ రు.7,000 ఒకేసారి ఇవ్వటంతో యావత్ రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొందని, రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు 65.18 లక్షల పెన్షన్ లబ్దిదారులకు రు.4,408 కోట్లు పంపిణీ చేసిన ఘనత అంతా ఎన్.డి.ఎ. ప్రభుత్వానిదేనని అన్నారు. ఈరోజు కృష్ణాజిల్లాలో 2.42 లక్షల మంది లబ్దిదారులకు రు.162 కోట్లు, గన్నవరం నియోజకవర్గంలో 48 వేల పెన్షన్ లబ్దిదారులకు రు.32.98 కోట్లు, బాపులపాడు మండలంలో 11వేల పెన్షన్ లబ్దిదారులకు రు. 8.04 కోట్లు, మైనర్ పంచాయితీగా వున్న రంగన్నగూడెంలో 481 పెన్షన్ లబ్దిదారులకు రు.32.67 లక్షల పంపిణీ చేయటం ఒక అపూర్వఘట్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.ఎ.సి.ఎస్. మాజీ అధ్యక్షులు తుమ్మల దశరథరామయ్య, గ్రామ టి.డి.పి. అధ్యక్షులు మొవ్వా వేణుగోపాల్, గ్రామ తెలుగు మహిళ అధ్యక్షురాలు దోనవల్లి నాగశిరోమణి, గ్రామ యువత అధ్యక్షులు కాట్రు సురేష్, గ్రామ టి.డి.పి. నాయకులు కనకవల్లి శేషగిరిరావు, కసుకుర్తి వేణుబాబు, పుసులూరి పూర్ణ వెంకటప్రసాద్, కసుకుర్తి వెంకటనరసింహారావు, దేవరకొండ వెంకటేశ్వరరావు, మందపాటి రాంబాబు, కొలుసు గంగాజలం, కాట్రు పాపారావు, కసుకుర్తి సుభాష్ చంద్ర భోస్, నెరుసు వెంకటేశ్వరరావు, అలుగుల ఆనందబాబు, యువతనాయకులు ఆళ్ళ సుధాకర్, జాలిపర్తి పూర్ణచంద్రరావు, తుమ్మల విజయ్, గ్రామ సచివాలయ కార్యదర్శి పి.సురేష్, సిబ్బంది సి.హెచ్.దుర్గాప్రసాద్, షేక్ నజీమున్నీసా, కాకుల సుష్మ, ఉప్పులేటి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# అవ్వ తాతలకు ఉదయం 6గంటలకే పింఛన్ పంపిణీ..

● మండల నాయకులు గురురాజ్ దేశాయి వెల్లడి



**నందవరం,జూలై 1 (వార్తాప్రభ) :** రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ నందవరం గ్రామంలో కోటవీది, ఎస్సీ కాలనీ లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పింఛన్ అందజేసిన టీడీపి పార్టీ మండల నాయకులు గురురాజ్ దేశాయి సచివాలయ సిబ్బంది , మాజీ సర్పంచ్ రామన్న గౌడ్ , దేశాయి యూత్ అధ్యక్షులు భాషా, తోట పాండు, కల్లెలు శివ, జిమకల రవి, చెంచు మల్లేష్, దండు వీరేష్, ఇస్రాయిల్, అజయ్, రవి, సజీవ్, ఆనంద్, దానిలు, శ్రీను, మరియు దేశాయి యూత్ సభ్యులు పాల్గొన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రూ.7,000 పింఛను మొత్తాన్ని అర్హులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కి, ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనాసభ్యులు డా బి.వి జయనాగేశ్వర రెడ్డి కి, లబ్ధిదారులు రుణపడి ఉంటామని తెలిపారు

# హామీ అమలుచేసిన సీఎం చంద్రబాబు



**కాకినాడ,జూలై 1 (వార్తాప్రభ) :** ఇచ్చిన హామీలను అమలు చేసే నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడు అని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో మాట ఇచ్చిన ప్రకారం సామాజిక పింఛను రూ. 4వేలు చేసి బకాయిలతో సహా రూ. 7వేలు చెల్లించారని కొనియాడారు. నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. మండపాక సుబ్బు ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకూరి సాయిరాం వర్మ, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పులి పద్మకుమారి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పు మురళీకృష్ణ, రూరల్ ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు, కాకినాడ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ బత్తుల ప్రసాదులతో కలిసి స్థానిక సచివాలయంలో చంద్రబాబు కటౌట్ కి పాలాభిషేకం పూలమాలలు వేసి సచివాలయం సిబ్బంది మరియు పెన్షన్ దారులతో హారతులు ఇచ్చి పింఛన్ దారులకు పింఛన్ నగదు పంపిణీ చేశారు. అనంతరం ఫౌండేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పుమురళీకృష్ణ సహకారంతో ఫౌండేషన్ ద్వారా ఏర్పర్చిన అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ 765 రోజు పేదలకు భారీ ఎత్తున భోజన వసతి కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుతూ కూటమికి పట్టం కట్టారన్నారు. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండపాక వీర వెంకట సత్యనారాయణ, పోలిశెట్టి శ్రీను, ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిల్లర్లకు ప్రభుత్వం పూర్తి సహకారం - ఎమ్మెల్యే చినరాజప్ప

● మిల్లర్స్ జిల్లా అధ్యక్షుడిగా రామకృష్ణ ప్రమాణ స్వీకారం



**కాకినాడ, జూలై 1 (వార్తాప్రభ) :** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైస్ మిల్లర్లు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అటువంటి ఇబ్బందులు తమ టీడీపీ ప్రభుత్వంలో ఉండవని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. రైతులకు మిల్లర్లకు ప్రభుత్వం వారిధిగా ఉంటూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు. సోమవారం కాకినాడలోని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నున్న రామకృష్ణ బాధ్యతల స్వీకారం సందర్భంగా సభను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన చినరాజప్ప మాట్లాడుతూ మిల్లర్ల వ్యవస్థను నాశనం చేసిందన్నారు. ప్రస్తుతం అటువంటి ఏమీ ఉండకపోగా వారి నిరంతర అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. రైతు బాగు కోసమే టీడీపీ అనేక పథకాలను అందిస్తుందని చెప్పారు. జిల్లాలో ఉన్న పెద్ద స్థాయి మిల్లర్లు అందరూ చిన్న మిల్లర్లను ఆదుకోవాలని అన్నారు. అందుకు తాము కూడా నిరంతరం సహకరిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా రాజప్ప దృష్టికి సామర్లకోట మండలంలో రైతులకు మూడున్నర కోట్లు బకాయి ఉందని అది విడుదల చేయించి పెట్టాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నున్న రామకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లాలో రెండో పంట మధ్యలో ఉందని బొండాలు రకం బస్తా 1500 నుండి 17వందల రూపాయలకు కొనుగోలు చేసేందుకు నిర్ణయించామన్నారు. జిల్లాలో ఉన్న మిల్లర్లందరూ ఆనందంగా ఉండేందుకు తాను ఎల్లవేళలా కృషి చేసి వారి సమస్యలు పరిష్కారిస్తానని రామకృష్ణ పేర్కొన్నారు. అనంతరం రామకృష్ణను పలువురు మిల్లర్లు అభినందించారు. అనంతరం మిల్లర్స్ భవనం ఆవరణలో ఎమ్మెల్యే రాజప్ప, చైర్మన్ రామకృష్ణలు మొక్కను నాటారు. అంతకు ముందు జిల్లా మిల్లర్ల సంఘం అధ్యక్షుడిగా ద్వారంపూడి వీరభద్రారెడ్డి నిర్వహించేవారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా పేకేటి నాగేశ్వరరావు, కొయ్య శ్రీను, కార్యదర్శిగా మొగిలి అప్పారావు, సంయుక్త కార్యదర్శిగా కొత్త బైరవకృష్ణ , కోశాధికారిగా పెద్దిరెడ్డి బాబ్జి, జిల్లా మిల్లర్ల సంఘం మాజీ అధ్యక్షుడు అంబటి రామకృష్ణారెడ్డి, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# అవ్వా తాతలకు భరోసా గా నిలిచిన చంద్రబాబు-ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

● మైలవరం టౌన్ లో రూ.7వేల పెన్షన్ అందజేసిన ఎమ్మెల్యే వసంత





**మైలవరం,జూలై 1 (వార్తాప్రభ) :** ఇచ్చిన మాట ప్రకారం ఆడిన మాట తప్పకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అవ్వా తాతలకు భరోసా గా నిలిచారని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మైలవరం టౌన్ లో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సోమవారం కొంతమంది లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఒకేసారి 7000 రూపాయలు అందుకున్న లబ్ధిదారులు సంబరపడిపోయారని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సామజిక పెన్షన్ల పెంపు హర్షదాయకం - జొన్నలగడ్డ జ్యోతి

● చంద్రాల గ్రామంలో లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసిన సర్పంచ్



**మైలవరం,జూలై 1 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం రాష్ట్రంలో సామాజిక పెన్షన్లు పెంపుదల చేయడం చాలా సంతోషదాయకమని మైలవరం మండలం, చంద్రాల గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ జ్యోతి పేర్కొన్నా రు.స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆశీస్సులతో చంద్రాల గ్రామంలో అర్హులైన 770 మంది లబ్ధిదారులకు పెన్షన్ నగదును సర్పంచ్ జ్యోతి చేతుల మీదుగా అందజేశారు. పెన్షన్ల పెంపు అవ్వా తాత లకు ఒక భరోసా లాంటిదని అన్నారు. అలాగే వికలాంగులకు ఇచ్చే పెన్షన్ రూ.3000 నుంచి 6000 రూపాయలకు పెంచడం హర్షించదగ్గ విషయం అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మొక్కులు తీర్చుకున్న వీరబీమని జనసేనాని వీర భక్తుడు నరేష్



**కృత్తివెన్ను,జూలై 1 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అసెంబ్లీలో అడుగుపెడితే తిరుపతి వచ్చిమొక్కులు చెల్లించుకుంటానని మొక్కుకున్న పెడన నియోజకవర్గం, కృత్తివెన్ను మండల జనసేన ప్రధాన కార్యదర్శి కొప్పునేటి వివిఎన్ నరేష్ తాను అనుకున్నట్లుగానే ముక్కులు తీర్చుకునేందుకు కార్యోన్ముఖుడయ్యాడు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ను ప్రాణంగా, దైవంగా భావించే ఈ పవన్ కళ్యాణ్ వీరభక్తుడు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం గా ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజు నే కాలినడకన తిరుపతికి బయలుదేరి వెళ్లి, కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామికి తలనీలాలు సమర్పించి, స్వస్థలానికి మరలా కాలినడకన తిరుగు ముఖం పట్టిన కొప్పినేటి వివిఎన్ నరేష్ తమ గ్రామానికి మరియు మండలానికి ఆదర్శప్రాయుడని కొమ్మాళ్ళపూడి పంచాయతీ సర్పంచ్ ప్రత్తిపాటి రామాంజనేయులు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి వలవల తాతాజీ అతని సేవలను గుర్తు చేస్తూ, భవిష్యత్తులో అతనికి అంతా మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# కృష్ణ మిల్క్ పాల ఉత్పత్తిదారుడి కుటుంబానికి భరోసా 50,000 భీమా అందజేత



**విస్సన్నపేట,జూలై 1 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కృష్ణ మిల్క్ యూనియన్ పాల ఉత్పత్తిదారుల సంఘానికి చెందిన పాల రైతు వేమిరెడ్డిపల్లి పంచాయతీ టీ జయరాజ్ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి 50 వేల రూపాయల చెక్కును తిరువూరు పాలసీతల కేంద్రం మేనేజర్ టి సాంబ శివ మూర్తి సంఘ అధ్యక్షులు జే శ్రీనివాసరావులు అందించారు. చెక్కు అందుకున్న పాల రైతు కుటుంబ యజమాని భార్య మే–రమ్మ మాట్లాడుతూ తమ కుటుంబానికి అండగా కృష్ణ మిల్క్ యూనియన్ బోర్డుకు చైర్మన్ సిహెచ్ ఆంజనేయులుకు ఆజన్మాంతం రుణపడి ఉంటాను అన్నారు. చంద్రు పట్ల గ్రామంలో ఏ ఎం సి యు ఎనలైజర్ ను సంఘ అధ్యక్షురాలు సిహెచ్ భాగ్యలక్ష్మి ప్రారంభించారు .మండలంలోని చేపూరి వారి పాలెం గ్రామంలో మిల్క్ యూనియన్ చైర్మన్ ఆదేశాలతో పశువులకు గాలికుంటు గురక మరియు జబ్బు వాపు టీకాలను మేనేజర్ సాంబ శివమూర్తి మరియు సంఘ అధ్యక్షురాలు కమలాదేవులకమలా దేవి లు అందించారు.

# అవ్వ తాతలకు ఇంటి దగ్గరకే పింఛన్ అందిస్తా - ఎమ్మెల్యే బి.వి జయ నాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు,జూలై 1 (వార్తాప్రభ) :** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఎమ్మిగనూరు మున్సిపాలిటీ పరిధిలో 30వ వార్డులో లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి పింఛన్ అందజేసిన ఎమ్మెల్యే, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు డా. బైరెడ్డి జయనాగేశ్వర రెడ్డి మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అవ్వ, తాతలకు,వితంతువులకు రూ.7,000 మరియు వికలాంగులకు 6,000 రూపాయలు పెన్షన్ను మొత్తాన్ని లబ్ధిదారులకు అందచేసిన శాసనసభ్యులు డా.క్టర్ బైరెడ్డి.జయనాగేశ్వర రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్,30 వ వార్డ్ ఇంచార్జ్ యం. మధు బాబు, వార్డు అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జ్ మిన్నప్ప,బూత్ కన్వీనర్ రఫీక్, వార్డు సభ్యులు రామచంద్ర, తేజ,నరేష్, శివ, ఉపేంద్ర, జయరాం లు తదితరులు పాల్గొన్నారు.



# ఒకే సారి రూ.7 వేలు తీసుకుంటున్న అవ్వా తాతల కళ్ళల్లో ఆనందం చూశా -ఎమ్మెల్యే వసంత

- జి.కొండూరులో పెన్షన్ అందజేసిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్
- పంజా సెంటర్ లో చంద్రబాబు చిత్రపటాని కి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే





**జి.కొండూరు,జూలై 1 (వార్తాప్రభ) :** ఒకేసారి పెన్షన్ డబ్బులు 7000 రూపాయలు తీసుకున్న అవ్వా తాతల కళ్ళల్లో ఆనందం చూశానని మైలవరం శాసనసభ్యులు వసంతం వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో స్థానిక టీడీపీ నాయకులు,కార్యకర్తలతో కలిసి సోమవారం కొంతమంది లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ జి.కొండూరు మండల వ్యాప్తంగా 16 గ్రామ సచివాలయాల పరిధిలో 8771 మంది లబ్ధిదా రులకు రూ.5,79,77,500 లు పంపిణీ చేయడం జరిగిందని వెల్లడించారు. ముందుగా పంజా సెంటర్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం చంద్రబాబునాయుడు చిత్రపటానికి తెదేపా నాయకులతో కలిసి క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జువ్వా రాంబాబు,జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గం ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), భారతీయ జనతా పార్టీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జ నూతులపాటి బాల కోటేశ్వర రావు(బాల), మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పజ్జూరు రవి కుమార్ (వెంకయ్య),లంక రామకృష్ణ వరప్రసాద్,గ్రామ పార్టీ అధ్యక్షుడు పజ్జూరు వెంకటేశ్వర రావు(బుల్లి), ఏఎంసీ మాజీ అధ్యక్షుడు ఉయ్యూరు వెంకట నరసింహారావు, అంకెం సురేష్, అంకెం ఇందిరా ప్రియదర్శిని,గ్రామ సర్పంచ్ మండల అరుణ,బీజేపీ నాయకులు కొల్లి నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు పజ్జూరు రామకృష్ణ, వుయ్యూరు వెంకటరమణ, బూరుసు శివ, మాజీ సర్పంచ్ చందా చిన నాగయ్య,బేతపూడి చిన నరసయ్య, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల శ్రేయస్సు కోరే ఏకైక ప్రభుత్వం.. కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- గుడివాడ నియోజకవర్గంలో పండగలా జరిగిన.. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం
- ఉదయం 6 గంటల నుండి స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి..7వేల పింఛన్ నగదు అందించిన ఎమ్మెల్యే రాము




**గుడివాడ,జూలై 1 (వార్తాప్రభ) :** పట్టణంలోని 27, 29, 22, 24 మరియు 9 వార్డుల పరిధిలో మున్సిపల్ కమిషనర్ సుబ్రమణ్యం.. ఎన్డీఏ పార్టీల నేతలతో కలిసి ఎమ్మెల్యే రాము పింఛన్ పంపిణీలో పాల్గొన్నారు. నందివాడ మండలంలోని పుట్టగుంట, పెదలింగాల గ్రామాలు.. గుడివాడ రూరల్ మండలంలోని లింగవరం లలో జరిగిన పింఛన్ పంపిణీలో ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. పెరిగిన పింఛన్ రూ.4 వేలు, మూడు నెలల బకాయిలు 3వేలు మొత్తం ఒకేసారి రూ. 7వేలు అందజేయడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ నేడు పండగల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. మాది మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వమని నిరూపితమైంది. ప్రజల శ్రేయస్సు కోరే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమే. ఎన్డీఏ ప్రభుత్వం ఒక్క పింఛన్ కూడా తీయకుండా ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించేలా పనిచేస్తుంది. వాలంటీర్లు లేకపోతే పెన్షన్ లు రావని బెదిరించారు సచివాలయానికి వచ్చి పెన్షన్ లు తీసుకోవాలని ఎండల్లో తిప్పారు.. పెన్షన్ ల కోసం తిరిగి తిరిగి 33 మంది వృద్దులు చనిపోయారు.. గ్రామ సచివాలయం సిబ్బందితో ఒకే రోజులో రాష్ట్రమంతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో.. ప్రజల శ్రేయస్సుకు మరిన్ని కార్యక్రమాలను చేస్తుంది. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి ఇంచార్జ్ దావులూరి సురేంద్రబాబు, గోర్జి సత్యనారాయణ, గుడివాడ, నందివాడ, గుడివాడ రూరల్ మండలాల టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, దానేటి సన్యాసిరావు, వాసే మురళీ లు ప్రభుత్వ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ, ఏడో వార్డు పరిధిలో :** గుడివాడ పట్టణ పరిధిలోని ఏడో వార్డు ఎన్టీఆర్ భరోసా పింఛను పంపిణీ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి చల్లగుళ్ల సుబ్రహ్మణ్యేశ్వరరావు మరియు 7వార్డు నాయకులు కునుకు మోహన్, ప్రసాద్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**రాష్ట్రంలో మరియు గుడివాడ నియోజకవర్గం లో మొదలైన పెన్షన్ల పండగ..** గత చేతకాని పాలన లాగా ఇచ్చిన మాట తప్పి, విడతల వారీగా పెంచటం కాకుండా, ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి ఇవ్వటమే కాక, ఇచ్చిన హామీ ప్రకారం గత మూడు నెలల నుంచి పెంచిన పెన్షన్ తో కలిపి రూ.7 వేలు పంపిణీ కార్యక్రమం గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మరియు రావి వెంకటేశ్వరరావు ఆదేశం మేరకు సోమవారం గుడివాడ పట్టణం స్థానిక 11వ వార్డు నందు స్థానిక టిడిపి నాయకులు, సచివాలయం సిబ్బంది కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు సయ్యద్ జబీన్, కరిముల్ల, పట్టపు చిన్న, షరీఫ్, ఖుదుస్, వేణు, ఇర్ఫాన్, మల్లిక, అస్మ, నూర్జహాన్, స్వాతి, కమల్ భాషా, అదిల్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం





**గుడివాడ,జూలై 1 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం జీవి పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 46 మంది రక్తదాతలు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు టిఎన్ రాజశేఖర్ మాట్లాడుతూ రక్తదాతలందరినీ ప్రత్యేకంగా అభినందించారు. రక్తదాన శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికి, విద్యార్థి రక్తదాతలను పంపించిన అక్కినేని నాగేశ్వరావు కళాశాల యాజమాన్యానికి మరియు రోటరీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రోటరీ క్లబ్ కౌన్సిలర్ జి. బాబు శ్రీకర్ మాట్లాడుతూ కృష్ణాజిల్లా నుండి శ్రీకాకుళం జిల్లా వరకు ఉన్న 85 రోటరీ క్లబ్బుల వారు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారని, ఇది ఎంతో మంచి సేవా కార్యక్రమమని, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటే భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగపడుతాయని తెలియజేశారు. కృష్ణాజిల్లా రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి భవిరి శంకర్‌నాథ్ మాట్లాడుతూ రక్తదానం మహాదానం అని రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను నిలబెట్టవచ్చని, తరచుగా రక్తదానం చేస్తే రక్తదాతల ఆరోగ్యానికి మంచిదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు ఏ. సుబ్రహ్మణ్యేశ్వర రావు, బి. శంకర్రావు, వి. రామకృష్ణ, కె. వెంకటేశ్వరరావు, వై. శ్రీరోజా, సి. సూర్యచంద్రరావు, ఎం. రమణమూర్తి, డా॥ ఎం.అజయ్ రాజ్, జి. నరేష్, డా॥ జి పృధ్వి, ఏ. మహదేవ దేశాయ్ కె. శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**జై వాసవి జై జై వాసవి.. వాసవి క్లబ్ వనిత విదర్భపురి గుడివాడ :** క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ 2024 ని అనుసరించి జూలై 1 డాక్టర్స్ డే సందర్భంగా గుడివాడ పట్టణం నందు మన సంఘంలో వైద్య వృత్తిని దైవంగా భావిస్తూ ఎన్నో అవార్డులు రికార్డులు అందుకుంటూ సేవనే పరమావధిక చేస్తున్న ప్రముఖులు డాక్టర్ కేశవరావు గారిని -సుగుణ గారిని వాళ్ళ అబ్బాయి సందీప్ గారిని కోడలు అయినా భవ్య గారిని మరియు డాక్టర్ ప్రశాంతి గారిని సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ తాతా రజనీకుమారి మరియు జెడ్ సి జిల్లా సుధారాణి జిల్లా ఇంచార్జ్ శేగు బబిత ఫాస్ట్ ప్రెసిడెంట్ మధులత మరియు కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు. సెక్రటరీ చలువాది లక్ష్మీ సురేఖ మరియు ట్రెజరర్ మండల లక్ష్మి సుజాతగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

**బి.సి. సంఘం అధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే..** నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా గుడివాడ నియోజవర్గ బి.సి. సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు రావులకొల్లు మల్లేశ్వరరావు సారథ్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజ్‌కుమార్, డా॥ బండారు శ్యామ్, డా॥ అనూష మరియు డా॥ శ్రీకృష్ణయాదవ్‌లను బి.సి. సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి.సి. సంఘం నాయకులు దొండపాడు వెంకటకృష్ణారావు, బోయిన సోమశేఖర్, మందాది శ్రీనివాసరావు, బడుగు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రపాక గ్రామంలో పండుగ వాతావరణంలో.. జరిగిన ఎన్టీఆర్ భరోసా ఫింఛన్ల పంపిణీ కార్యక్రమం

- ఇచ్చిన మాటకు కట్టుబడి.. 4వెలు పింఛన్ అందజేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుది: మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు & సీనియర్ టిడిపి నాయకుడు పిన్నమనేని బాబ్జి..



**గుడివాడ,జూలై 1 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వంలో పెన్షన్ నగదు వెయ్యి రూపాయలు పెంచడానికి నాలుగేళు పట్టిందని, కానీ ఎన్డీయే ప్రభుత్వంలో గెలిచిన నెలలోనే ఇచ్చిన మాటకి కట్టుబడి రూ.4వేలు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు మరియు సీనియర్ టిడిపి నాయకుడు పిన్నమనేని బాబ్జి అన్నారు. నందివాడ మండలం రుద్రపాక గ్రామంలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఇరువురు నాయకులు పాల్గొన్నారు. సోమవారం పలువురు లబ్ధిదారులు ఇళ్ళకి వెళ్ళిన పిన్నమనేని వెంకటేశ్వరరావు, పిన్నమనేని బాబ్జి పింఛన్ నగదు అందజేశారు. నేడు పెన్షన్ల పంపిణీ అనేది రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలా జరుగుతోందని పిన్నమనేని వెంకటేశ్వరరావు, బాబ్జి సంతోషం వ్యక్తం చేశారు. ఉదయం 6గంటల నుంచే ప్రతి ఇంటికీ వెళ్లి నగదు ఇస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వికలాంగులు, వృద్ధుల కళ్లల్లో ఆనందం చూసి మనసు చలించిందన్నారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీ ప్రజల ఇళ్ల వద్దకే చేరుతాయన్నారు. పెన్షన్ల పంపిణీతో రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతి నెలా రూ.819కోట్ల అదనపు భారం పడుతోందని అయినా.. దాన్ని ఎన్డీయే ప్రభుత్వం ఆనందంగా స్వీకరిస్తుందని పీన్నమనేని వెంకటేశ్వరరావు, బాబ్జి లు అన్నారు. ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం తమకు సంతోషంగా ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాలడుగు ధర్మపాల్, పాలడుగు నానరావు, మేక రాయుడు, రుద్రపాక సర్పంచ్ రాజు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే మార్గదర్శకులు - కదిరికోట ఆదెన్న



**ఎమ్మిగనూరు,జూలై 1 (వార్తాప్రభ) :** ఉపాధ్యాయులే సమాజానికి మార్గదర్శకులని ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి పునాదులు వేసేది ఉపాధ్యాయులేనని టిడిపి నాయకులు "కదిరికోట ఆదెన్న" పేర్కొన్నారు. సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలో ఎస్సీ కాలనీ నందుగల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ( ఆది ఆంధ్ర) నందు ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తున్న యం. గ్రేస్ వైలెట్ పదవి విరమణ సన్మాన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.అల్లా బకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ సన్మాన సభకు టిడిపి నేతలు కదిరికోట ఆదెన్న, రోజా ఆర్ట్స్ ఉసేని లు హాజరై శాలువా కప్పి పూలమాలతో సన్మానించి శుభాభివందనములు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సర్వ సాధారణమని అనంతరం శేష జీవితం ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. గ్రేస్ వైలెట్ మేడం ఉపాధ్యాయ వృత్తిలో 40 సంవత్సరములు సుదీర్ఘంగా విశిష్ట సేవలు అందించి, ఎందరో విద్యార్థినీ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ఘనత ఆమెకే దక్కిందని కొనియాడారు.

# విద్యాభివృద్ధికి బట్టు ట్రస్ట్ సేవలు అభినందనీయం -ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానంలో ఉన్నవారు మన దేశానికే సేవలు అందించాలి: మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి బట్టు దేవనంద్



**గుడివాడ,జూలై 1 (వార్తాప్రభ) :** విద్యాభివృద్ధిలో ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు. సోమవారం స్థానిక ఐ.ఎం.ఏ ఫంక్షన్ హాల్‌లో బట్టు వెంకటరత్నం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్ఎస్‌సీ-2024 పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బట్టు మనోరంజితం మెమోరియల్ ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ ప్రతిభ చూపిన మున్సిపల్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించేందుకు బట్టు వెంకటరత్నం ఛారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. విద్యార్థులు నిర్దేశిత లక్ష్యంతో ముందు కెళితేనే విజయాలు సొంతమవుతాయన్నారు. ఉన్నత చదువులపై అవగాహన పెంపొందించుకుని విద్యార్థుల తల్లీదండ్రులు సహకరించాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లీదండ్రులు పరస్పర అవగాహనతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషీ చేయాలన్నారు. ఉన్నత చదువులు చదివి మనదేశానికే సేవలు అందిచేలా కృషి చేయాలన్నారు. మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి బట్టు దేవనంద్ మాట్లాడుతూ మునుముందు ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తదుపరి 10వతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన జిల్లా టాపర్ భానుప్రసన్నకు రూ.25వేలు 2విద్యార్థులకు రూ.15వేలు, 10వేలు, 20మంది విద్యార్థులకు ఒక్కరికి రూ. 5వేలు చొప్పున మొత్తం లక్ష 50వేలు విద్యార్థులకు ప్రోత్సహక బహుమతుల అందజేశారు. ఆనంతరం విద్యార్థులను ప్రతిభావంతులగా తీర్చిదిద్దిన పురపాలక సంఘం ఉన్నత పాఠశాలలకు చెందిన 8మంది ప్రధానోపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ట్రస్టు చైర్మన్ బట్టు పద్మకుమారి, సభ్యులు బట్టు ప్రసన్నకుమారి, బట్టు ప్రశాంతి, బట్టు విజయలక్ష్మి, గుత్తికొండ శ్రీరాజబాబు, గంటా రమేష్ మనోహర్, పి.వి.సత్యనారాయణ, జక్కుల విజయశేఖర్, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లీదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కుంటముక్కలలో పెన్షన్ల పండుగ

- కోలాహలంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన తెదేపా నేతలు



**జి.కొండూరు,జూలై 1 (వార్తాప్రభ) :** మండలంలోని కుంటముక్కల గ్రామంలో టీడీపీ నాయకులు అట్టహాసంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో ఒక్కసారిగా పెన్షన్ల పండుగ వాతావరణం నెలకొంది.గ్రామ సచివాలయ సిబ్బందితో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఉదయం ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కార్యదర్శి లంక రామకృష్ణ వరప్రసాద్,ఎంపీటీసీ సందిపాము జయలక్ష్మి,సుకవాసి శ్రీహరి, లంక నాగేశ్వరరావు,మన్నం నాగేశ్వర రావు,యడవల్లి వెంకటేశ్వరరావు,గోళ్ళ శ్రీనివాసరావు ,మందాడి లక్ష్మణ, యడవల్లి గోపి, గంటా రాజేష్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుట్టుకనిచ్చేది ఆ బ్రహ్మా..... పురుడు పోసి ప్రాణం నిలిపేది కలియుగ బ్రహ్మా "డాక్టర్"




**విస్సన్నపేట,జూలై 1 (వార్తాప్రభ) :** యుగ యుగాలుగా తరతరాలుగా వైద్యుని దేవుడు అంతటివాడుగా ప్రజలు చూడటం జరుగుతుందని డాక్టర్ ను నమ్మి వారి ప్రాణాలను మనకు అప్పచెప్పుతారని డాక్టర్స్ డే కార్యక్రమం లో భాగంగా ముఖ్య అతిథి సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ బి రామిరెడ్డి అన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ ఆఫ్ విసన్నపేట నందు డిస్టిక్ అంబాసిడర్ లయన్ ఎన్ టి వెంకటేశ్వరరావు రీజియన్ చైర్ పర్సన్ ఆర్ వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్న ఈ కార్యక్రమంలో డాక్టర్ నెక్కలపు చైతన్య, డాక్టర్ బి హెలినా, డాక్టర్ రాజగోపాల్ డాక్టర్ ఎం శ్వేత తదితరులకు సన్మాన సత్కారాలు పట్టు శాలువాలతో సుగందాది పరిమళాలు వెదజల్లే పూలదండలతో ఘనంగా వీనులకు విందుగా నైనానందకారంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ వి కిరణ్ కార్యదర్శి ఎస్ జాన్ టైటాన్స్ కోశాధికారి పి కృష్ణ పోగ్రామ్ కమిటీ చైర్ పర్సన్ మరియు గవర్నర్ ఏరియా రిప్రజెంట్ సీజే డబ్ల్యూ కే బాబు( జాన్ బాబు) లయన్ సభ్యులు జె రంగారెడ్డి కె బద్రీనాథ్ ఎం శ్రీనివాస్ ,బాబు రాజేంద్రప్రసాద్. తిప్పిశెట్టి సత్యనారాయణ వెంకటరెడ్డి లలిత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎలిశెట్టి జగన్ కుటుంబ కార్యక్రమంలో ప్రముఖుల సందడి



**గుడివాడ,జూలై 1 (వార్తాప్రభ) :** తన విజయానికి తన వంతు కృషి చేసిన తన మిత్రుడు స్నేహశీలి ఎలిశెట్టి జగన్ కుమార్తె వర్ష, కుమారుడు వరుణ్‌ల నూతన వస్త్ర కార్యక్రమానికి వెనిగండ్ల రాము హాజరై ఆశీర్వదించారు. తన పాత మిత్రులందరితో కలిసి సందడి చేసిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, పశ్చిమగోదావరి జిల్లా ఇంచార్జ్ గన్ని ఆంజనేయులు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మరియు నియోజకవర్గంలోని కూటమి నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరైనారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కూటమి నాయకులకు ఎలిశెట్టి జగన్ ప్రత్యేక అభివందనాలు తెలిపారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# "ఎలక్ట్రానిక్ వనరుల వినియోగం" పై ఏ.ఎన్.ఆర్. కాలేజీ లో అవగాహన సమావేశం



**గుడివాడ,జూలై 1 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వర రావు కళాశాల యు.జి. సెమినార్ హాల్ లో గ్రంథాలయ విభాగాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లకిరెడ్డి బాలిరెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ (మైలవరం) లైబ్రరియన్ డా॥ టి. సాంబశివరావు "ఎలక్ట్రానిక్ వనరుల వినియోగం" పై ఉపన్యాసం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగం చేశారు. మారుతున్న కాలంలో ప్రతి గ్రంథాలయము కూడా టెక్నాలజీకి అనుగుణంగా వివిధ రకాలైన ఎలక్ట్రానిక్ మేటిరియల్స్ సమకూర్చుకోవాలని, అలాగే అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో ఉన్నటువంటి ఎలక్ట్రానిక్ వనరుల గురించి, ఎలక్ట్రానిక్ వనరులను విద్యలో ఎలా ఉపయోగించుకోవాలో తెలిపారు. అలాగే ఉచిత ఇ-రిసోర్సెస్ గురించి విద్యార్థులకు వివరించారు. అక్కినేని నాగేశ్వర రావు కళాశాలలో ఉన్న యుజిసి -ఇన్ఫంట్ డిజిటల్ లైబ్రరీ కన్సార్టియా, నేషనల్ లైబ్రరీ మరియు ఇన్ఫర్మేషన్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫర్ స్కాలర్లీ కంటెంట్ (ఎన్ -లిస్ట్) ద్వారా ఈ -వనరులను ఎలా ఉపయోగించాలి, విద్యార్థులు విద్య లో వీటిని వుపయోగించుకుని ఎలా అభివృద్ధి చెందవచ్చో వివరించారు. ప్రస్తుతం అంతర్జాలంలో లభ్యమైనటువంటి ఎలక్ట్రానిక్ వనరులు మరియు వికీపీడియా గురించి తెలియచేసారు. ఈ కార్యక్రమములో కళాశాల ప్రెసిడెంట్ ఎల్. రామకృష్ణ ప్రసాద్, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కాట్రగడ్డ సింహాద్రి అప్పారావు, ప్రిన్సిపాల్, డా॥ పి.జె.ఎస్.కుమార్, వైస్-ప్రిన్సిపాల్ డా॥ ఎం. శివనాథ్, గ్రంథాలయ విభాగాధిపతి బి.ఎస్.ఎస్. పద్మజ, బి.సుభాషిణి, అధ్యాపకులు మరియు విద్యార్ధినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ వారిచే పలు సేవా కార్యక్రమాలు





**గుడివాడ,జూలై 1 (వార్తాప్రభ) ::** ఆదివారం సాయంత్రం నెలవారి కార్యవర్గ సమావేశం మానవతా ఆఫీస్ నందు గుడివాడలో ప్రెసిడెంట్ దండమూడి జయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించబడినది. ముఖ్య అతిథులుగా జీ ప్రమీల రిటైర్డ్ హిస్టరీ లెక్చరర్ కేటీఆర్ ఉమెన్స్ కాలేజ్ హెచ్ ఓ డి. గుడివాడ రెండవ అతిథిగా దావులూరి సురేంద్రబాబు అసోసియేట్ ప్రొఫెసర్ రిటైర్డు ఇంజనీరింగ్ కాలేజీ గుడ్లవల్లేరు.. ఈ వారిరువురి చేతుల మీదుగా గొరివర్తి కిషోర్ బాబుకు షోల్డర్ డిస్లేకేట్ అయినందువల్ల వైద్య ఖర్చులకు 5వేల రూపాయలు.. అదే విధంగా కడుపేద ఉత్తమ విద్యార్థిని శానంపూడి రోహి ఇంటర్మీడియట్ లో చేరడానికి ఆర్థిక సహాయము 5వేల రూపాయలు అందజేశారు. అనంతరం అతిథులిరువురికి చిరుసత్కారము మోమెంటోలు, మరియు బొకేలతో సత్కరించడం జరిగినది. ప్రథమ అధ్యక్షులు గుత్తా రమేష్, ఉమ్మడి కృష్ణా జిల్లా చైర్మన్ పొట్లూరి వీర శేషగిరి రావు చైర్మన్ మారుతి ప్రసాద్ కో చైర్మన్ పిన్నమనేని వేణుగోపాల్ కోశాధికారి అన్నపురెడ్డి గోపి రెడ్డి గుడివాడ మాజీ ప్రథమ పౌరులు లంక దాసరి ప్రసాద్ కార్యవర్గ సభ్యులు గంట చంద్రశేఖర రావు వెంకట మోహన్ రావు కోన రామారావు గారు డైరెక్టర్ సీతారామస్వామి అడ్వైజరీ బోర్డు మెంబర్ పద్మజ శైలజ రాధ సుప్రియ వేణుగోపాలస్వామి గుడి చైర్మన్ దుడ్డు వెంకటేశ్వరరావు, సామి రామ్మోహన్ రావు రాధాకృష్ణ ఘంటసాల రామకృష్ణ లక్ష్మయ్య నాగేశ్వరరావు వారి కుమార్తె, బసవన్న భాషా మరీదు శ్రీనివాసరావు నరసింహారావు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ప్రసాద్ ఈడే శ్రీనివాస్ దుర్గ భవాని మూల్పూరి పార్వతి లతో పాటు ఇతర మానవతా కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జూలై 4వ తేదీన జరిగే బంద్ ను జయప్రదం చేయండి -ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ఎస్ సమరం




**గుడివాడ,జూలై 1 (వార్తాప్రభ) :** నీట్ నెట్ పరీక్ష పేపర్ లీకేజీ ను నిరసిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జూలై 4వ తేదీన దేశంలో గల విద్యాసంస్థలన్నీ ఎల్కెజీ టూ పి.జీ బంద్ కు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కృష్ణ జిల్లా కార్యదర్శి ఎస్. సమరం మాట్లాడుతూ దేశ గౌరవ ప్రతిష్టలకు విశిష్టమైన నీట్ పరీక్ష దేశ చరిత్రలో ఏనాడు కనివిని ఎరగని రీతిలో ఈ సంవత్సరం అవకతవకలు జరిగాయని ఆరోపించారు. నీట్ పరీక్ష నిర్వహించే ఎన్టిఏ ను రద్దు చేయాలని బాధిత విద్యార్థులు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు మొరపెట్టుకున్న ఇటువంటి స్పందన లేకపోవడం దారుణమని విమర్శించారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ఎన్టిఏ ను పునరుద్ధరించవలసిన అవసరం ఉందని చెప్పారు.. కానీ బాధిత విద్యార్థులకు న్యాయం చేస్తామని గాని.. నీటి పరీక్షను మళ్లీ నిర్వహిస్తామని చెప్పి గానీ ప్రకటన ఇవ్వకపోవడం బాధ్యత రాహిత్యమని అన్నారు. ఈ సందర్భంగా నీట్ పరీక్ష పత్రాల లీకులకు కారణమైన ఎన్టిఏ రద్దు చేయాలని, పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నూతన విద్యా విధానం పేరిట దేశవ్యాప్తంగా పాఠశాలల మూసివేత ఆపాలని డిమాండ్ చేస్తూ, జూలై 4వ తేదీ దేశవ్యాప్త బంద్‌కు అల్లూరి స్ఫూర్తితో బాధిత విద్యార్థులకు న్యాయం జరిగే వరకు ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జులై 4వతేదీన లెఫ్ట్ విద్యార్థి సంఘాలను కలుపుకొని ఎస్ఎఫ్ఐ దేశవ్యాప్తంగా ఎల్కెజీ టు పీజీ బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో కృష్ణ జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలు, విద్యార్థులు బందుకు సహకరించి బందును జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సమరం గుడివాడ మండల కార్యదర్శి సమీర్, డిస్టిక్ కన్వీనర్ సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగల పెన్షన్ల పంపిణీ





**కంకిపాడు,జూలై 1 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు, గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో పండుగల నిర్వహించారు. ఉప్పులూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నే ధనయ్య, కొనతం సుబ్రమణ్యం, రాధాకృష్ణ,కొండవీటి శివయ్య వృద్ధులను వికలాంగులను సన్మానించి పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు, కోలవెన్ను గ్రామంలో గ్రామ సర్పంచ్ సురేష్,ఉప సర్పంచ్ చిన్ని, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు తుమ్మల జగదీష్, టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు, కందలంపాడు లో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ సతీమణి హేమ, ప్రొద్దుటూరు ,దావులూరు గ్రామాల్లో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తనయుడు బోడే వెంకట్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.మండల కేంద్రమైన కంకిపాడు పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ నెర్సు రాజ్యలక్ష్మి, బాకీ రమణ, టిడిపి నాయకులు రవీంద్ర, రాజా, యలమంచిలి కిషోర్ బాబు, జనసేన నాయకులు వృద్ధులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో మొత్తం 9165 పెన్షన్ దారులకు గత మూడు నెలలు, ఈ నెలతో కలుపుకొని మొత్తం పెన్షన్ అమౌంట్ 6 కోట్ల 31 లక్షల చిల్లర నగదును ఆయా గ్రామాల పరిధిలోని సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పెన్షన్ దారులకు అందజేశారు. పింఛన్లు పంపిణీలో సర్వర్లు మొరాయించిన మండలంలో 96 శాతం వరకు పెన్షన్ పంపిణీ పూర్తయిందని మండల పరిషత్ కార్యనిర్వహణ అధికారి ఉదయ భాస్కర్ పేర్కొన్నారు.

# పోలవరం కాలవ పై మోటర్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయండి - యార్లగడ్డ వినతి



**గన్నవరం,జూలై 1 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గం లోని పోలవరం పరివాహక మెట్ట గ్రామాల్లో పంటలను కాపాడేందుకు పోలవరం కాలువపై మోటార్ల ఏర్పాటుకు సహకరించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. గన్నవరం నియోజకవర్గం లోని బాపులపాడు ఉంగుటూరు గన్నవరం విజయవాడ రూరల్ మండలాల్లోని మెట్ట గ్రామాలకు గతంలో నాగార్జునసాగర్ కాలువల ద్వారా సాగునీరు అందేదని, పోలవరం కుడికాలువ తవ్వకంతో సాగర్ కాలువకు పోలవరం కాలువ అడ్డుగా రావటంతో సాగర్ నీరు గన్నవరం నియోజకవర్గంలోని మెట్ట గ్రామాల భూములకు చేరటం లేదన్నారు. దీంతో ఆయా గ్రామాల పరిధిలోని 12,570 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని తెలిపారు. రైతులు సాగునీటి ఇబ్బందులు తొలగించేందుకు పోలవరం కాలువపై మోటర్లు ఏర్పాటు చేసి రైతులకు సాగునీరు అందించాల్సి ఉందన్నారు. ఇందుకోసం బాపులపాడు మండలం లో 57 మోటార్లు, గన్నవరం మండలంలో 63 మోటర్లు, విజయవాడ రూరల్ మండలంలో ఏడు మోటర్లు ఏర్పాటు చేసే రైతులకు సాగునీరు అందించాలన్నారు. గన్నవరం మండలంలో నాలుగు చోట్ల రెగ్యులేటర్ నిర్మాణం జరిగిందని రెగ్యులేటర్లకు అను-సంధానంగా కాలువల తవ్వకం పనులు చేపట్టాల్సి ఉందన్నారు. వెరిసి ఈ మొత్తం పనులకు అధికారులతో అంచనాలు రూపొందించగా రూ. 1.10 కోట్లు ఖర్చు అవుతుందని నీటిపారుదల శాఖ అధికారులు అంచనాలు రూపొందించినట్లు వివరించారు. ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేసి ఖరీఫ్ పంటలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను ఐటీ శాఖామంత్రి నారా లోకేష్,నీటిపారుదల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు లకు యార్లగడ్డ ఫోన్లో వివరించగా విజయవాడ ఎస్ఈ కి అంచనాలను అందించాలని సూచించారు. వారి సూచనల మేరకు సోమ-వారం ఉదయం విజయవాడలోని ఎస్ఈ కార్యాలయంలో ఎస్ఈ కి వినతి పత్రంతోపాటు,అంచనాలను యార్లగడ్డ అందచేశారు.

# హంతకుడు మణికంఠ అంశంలో ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు..

**● టిడిపి కార్యకర్త గడ్డం మణికంఠ అని తెలుస్తుంది. ● సోషల్ మీడియాలో ఫొటోస్ కనిపిస్తున్నాయి. ● బెజవాడ లో జరిగిన వ్యక్తి హత్య కేసుపై పోతిన వెంకట మహేష్ విమర్శనాస్త్రాలు**



**విజయవాడ పశ్చిమ,జూలై 1 (వార్తాప్రభ) :** నగరం నడిబొడ్డున మర్డర్ జరిగితే టిడిపి నేతలు ఒక్కరూ స్పందించలేదు. హెూమ్ మంత్రి అనిత కూడా స్పందించలేదు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్యాంప్ కార్యాలయం కి కొంత దూరం వున్న స్పందించలేదని వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ బెజవాడ లో జరిగిన హత్య కేసులో స్పందించిన వారి చిట్టా విప్పారు. సోమవారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడ్డం మణికంఠ ఒక్కడే వెళ్లి హత్య చేశాడా?ఇంకెవరైనా సహకరించారా? ఫేస్ బుక్ ని కూడా హైడ్ చేశారు.ఆ బ్యాచ్ నీ విచారించాలని ఆయన డిమాండ్ చేశారు. హంతకునికి గంజాయి బ్యాచ్ తో సంబంధాలు వున్నాయి ప్రచారం జరుగుతుంది. మదర్శలో చనిపోయిన కరిష్మా మృతిపై కూడా అనుమానాలు చాలా వున్నాయన్నారు. కరిష్మా ఫుడ్ పాయిజన్ వలన చనిపోలేదని బాడి పై గాయాలు వున్నాయిన్నాయి తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు. రెండు ఘటన లపై పోలీస్ కమిషనర్ లోతైన విచారణ జరిపించాలి. విజయవాడ లో ఈ రెండు ఘటనలతో భయాందోళన లో వుంటే ముగ్గురు ఎంఎల్ఏ గాలు గానీ, ఎంపీ గానీ స్పందించలేదని దుయ్యబట్టారు. దర్శిని కుటుంబానికి రక్షణ కల్పించాలి.. ఇల్లు ,ఆర్థిక సహకారం,గవర్నమెంట్ జాబ్ ఇవ్వాలని పోతిన డిమాండ్ చేశారు. పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్ఏ ఎక్కడ ఉన్నారు? మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే విజయవాడ పింఛన్లు పంపిణీ లో దేశంమొత్తంగా ఉదయం 6గంటకి ఇచ్చే సంప్రదాయం జగన్ తీసుకొని వొచ్చారని పోతిన వెల్లడించారు. నేడు పింఛను పంపిణీ చేసిన ఉద్యోగులు జగన్ తీసుకొచ్చిన వారే.. జగన్ తెచ్చిన పథకాన్ని కూటమి అమలు చేస్తున్నది..కొత్తగా తెచ్చింది ఏం లేదని వ్యంగ్యాంగా అన్నారు. 15వేల సచివాలయాలు ఏర్పాటు చేసి, లక్ష 30 మంది సచివాలయ సిబ్బంది నీ నియమించింది జగన్ అనే విషయం ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు.

# ఘనంగా మంత్రి నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి,జూలై 1 (వార్తాప్రభ) :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు 90 వ పుట్టినరోజు సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ వారిని శాలువ తో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రస్తుత ఆంధ్ర రాష్ట్ర నూతన ఆహారం, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను శాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, అడబాల షణ్ముఖ, విజయ్, కామేశ్వర రావు, పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# 47వ డివిజన్ లో పింఛన్లు పంపిణీ చేసిన ఏం.ఎల్. ఏ.



**విజయవాడ పశ్చిమ,జూలై 1 (వార్తాప్రభ) :** పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 47 వ,డివిజనులో కలరా ఆస్పటల్ వద్ద ఎన్డీయే కూటమి ప్రతిష్టత్మకమైన హామీలలో ఒకటైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి ) మరియు మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా పశ్చిమ నియోజకవర్గం యువ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి ఎమ్ ఎస్ బెగ్ , భారతీ-య జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, పాల్గొన్నారు. ఈ పెన్షన్ కార్యక్రమంలో, డివిజన్ యూనిట్ 25,26 ఇన్చార్జులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్, మక్కెన భాస్కర్ లు సచివాలయం సిబ్బందితో పెన్షన్ దారుల ఇళ్లకు వెళ్లి 7000 రూపాయలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, నియోజవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎర్ర రామారావు, బీసీ సెల్ కార్యదర్శి, కిలాని కామేష్, డివిజన్ బీసీ సెల్ నాయకులు కంబాల దుర్గారావు మైనార్టీ నాయకులు ఎస్ కె జిలాని, డివిజన్ యువత నాయకులు, రెడ్డి చర్ల అశోక్ రాజ్ మరియు, వివిధ హెూదాల్లో ఉన్నటువంటి ఎన్డీయే నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నేడు శ్రీ కృష్ణ భగవానుని కి పంచామృతాలతో అభిషేకం



**జగ్గయ్యపేట జూలై 1 (వార్తాప్రభ) :** పట్టణంలోని విజయవాడ రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం నందు జేష్ఠ మాసం ఆఖరి ఏకాదశి మంగళవారం రోజున మంగళవారము విశేషంగా శ్రీ కృష్ణ భగవానుని పంచామృతాలతో అభిషేకం వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించబడునని భక్తులందరూ కూడా పాల్గొని శ్రీ సంతాన వేణుగోపాలస్వామి అనుగ్రహానికి పాత్రులు కాగలరని ఆలయ అర్చకులు శ్రీరంగం శ్రీనివాసచార్యులు తెలియజేశారు.

# నందిగామ రక్షిత మంచినీటి పథకం చెరువుకు జంగిల్ క్లీన్





**పెడన,జూలై 1 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా పెడన మండలం నందిగామ పంచాయతీ రక్షిత మంచినీటి పదకం చెరువు గట్టుకు మోక్షం కలిగింది. గత కొంతకాలంగా ఈ చెరువుగట్టు పిచ్చి చెట్లతో అస్తవ్యస్తంగా తయారయింది. ఈ నేపథ్యంలో పంచాయితీ పాలకవర్గం దృష్టి కేంద్రీకరించి తొలుత జంగిల్ క్లీన్ నిర్వహించింది. నిధుల సౌకర్యం లేకపోయినప్పటికి ప్రస్తుతానికి పని పూర్తి చేశారు. గ్రామపంచాయతీ ఉపసర్పంచి కాగిత లక్ష్మీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ పనిని పూర్తి చేశారు. గ్రామీణ రక్షిత మంచినీటి పథకం ఏ ఇ శ్రావణి ఈ పనులను పర్యవేక్షించారు. చెరువు చుట్టూత గట్టును కూడా పటిష్టవంతం చేశారు. చెరువు పక్క నుంచి వెళుతున్న ఎన్విఆర్ రోడ్డు వెంబడి కచ్చా డ్రెన్ కూడా తవ్వించారు. ఇక్కడ నీరు నిలిచి అపరిశుభ్రత వాతావరణం ఏర్పడుతుంది. దీతో కచ్చ డ్రైన్ తవ్వడం వల్ల కొంతవరకు ఈ సమ-స్య కూడా పరిష్కారం అయింది. అయితే ఈ చెరువుకు సరైన రక్షణ లేకుండా పోయింది. చుట్టూతా ఫెన్సింగ్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఇందుకోసం పాలకవర్గం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు సర్పంచ్ బొద్దు చినబాబు తెలిపారు. ఇలా ఉండగా చెరువుగట్టుకు నిర్వహించిన జంగిల్ క్లీన్ అనంతరం పనులను శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఫెన్సింగ్ ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తారని తెలిపారు

# వైభవంగా నాగ సత్యమ్మ అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు



**జగ్గయ్యపేట,జూలై 1 (వార్తాప్రభ) :** పట్టణ సమీపంలోని వి ఎస్ పి క్వార్టర్స్ వద్ద గల శ్రీ నాగ సత్యమ్మ అమ్మవారి 13 వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. అమ్మవారి వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని సోమవారం ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు పూజలను ఆలయ అర్చకులు టివిఎల్ఎన్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి చండీ హెూమాన్ని బ్రహ్మశ్రీ చింత శివరామ శర్మ ఆధ్వర్యంలో వి ఎస్ పి ఉద్యోగ ప్రముఖులు ఐ రాములు కుటుంబ సభ్యుల చండీ హెూమ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వి ఎస్ పి. జే ఎల్ ఎమ్ ఇంచార్జ్ నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ఈ ప్రభుత్వం పేదల పక్షం - శాసనసభ్యులు సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ,జూలై 1 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ భరోసా ఫించన్ కార్యక్రమంలో వివిధ డివిజన్లలో పర్యటించిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన)చౌదరితో కలిసి బిజెపి యువ నాయకులు పోతిన అవినాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుజనాచౌదరి మాట్లాడుతూ గత ప్రభుత్వం రెండువేల నుంచి మూడువేల రూపాయలు చెయ్యడానికి అయిదు సంవత్సరాలు పట్టగా ఎన్డిఏ కూటమి ప్రభుత్వ ఏర్పాటు చేసిన మొదటి నెలలోనే నాలుగువేల రూపాయలతో పాటుగా ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఇవ్వవలసిన మూడువేల రూపాయలతో కలిపి మొత్తం ఏడువేల రూపాయలు ఇచ్చి, ఇచ్చిన మాట నిలపెట్టుకోవడమే కాక ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని నిరూపించుకున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేఖపల్లి శ్రీనివాసరావు, పిళ్ళా శ్రీకాంత్, బెవర గిరీష్, శివరాత్రి సాంబ తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా పింఛన్ల పండగ

**● అవనిగడ్డలో పింఛన్ల పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్.**



**అవనిగడ్డ,జూలై 1 (వార్తాప్రభ) :** ఈరోజు పేద ప్రజలకు పండుగ రోజు అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం ఉదయం అవనిగడ్డ గాంధీపురం ఎస్టీ కాలనీలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అధికారులతో కలిసి ఎన్టీఆర్ పింఛన్ భరోసా లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని ఏప్రిల్ నుంచే అమలు చేస్తూ ఏప్రిల్, మే, జూన్ నెలలకు రూ. వెయ్యి, జులై నెల నుంచి రూ.4వేలు కలిపి వృద్దులకు రూ.ఏడు వేలు పింఛన్ అందిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు రూ.6వేలు, కిడ్నీ తదితర సమస్యలతో మంచాన పడిన వారికి రూ.15వేలకు పెంచి పింఛన్ అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సానుకూలంగా లేకున్నా రాష్ట్రంలోని వృద్దులు, వితంతువులు, దివ్యాంగులు, డప్పు కళాకారులు, కల్లు గీత కార్మికులు, వివిధ వృత్తి కార్మికులను, కిడ్నీ బాధితులను ఆదుకునేందుకు ఎంతో సహృదయంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీని వేగవంతంగా అమలులోకి తెచ్చిందన్నారు. పేదల కళ్ళల్లో సంతోషం నింపటమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పేదలు ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పథకం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో అధికారులు, పలువురు టీడీపీ, జనసేన , బిజెపి నాయకులు పాల్గొన్నారు.ఇదే విధంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో తెల్లవారుజామునుంచే సిబ్బంది పించన్లు పంపిణీ చేశారు.పెద్దమొత్తంలో పింఛను డబ్బులు చేతికి అందడంతో లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.వికలాంగులకు హామీ ఇచ్చిన విధంగా ఆరువేలే రావడంతో కొంతమంది ఒకింత నిరాశకు గురయ్యారు.

# గోశాలపై ఆరోపణలు సరికాదు

**● గోశాల నిర్వాహక కమిటీ అధ్యక్షులు చక్రపాణి**



**తొర్రూర్,జూలై 1 (వార్తాప్రభ) :** గోశాల నిర్వాహకులు గోవులకు సరైన రక్షణ కల్పించడం లేదంటూ చేసిన అసత్య ఆరోపణలు సరికాదని గోశాల నిర్వాహక కమిటీ అధ్యక్షులు చక్రపాణి అన్నారు. సోమవారము గోశాలలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోవుల సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు నిరంతరం చేపడుతుంటే కమిటీ సేవలను గుర్తించకుండా టురిస్టు లాగా వచ్చి పోయె వ్యక్తి గోసలపై బుర్దచల్లడం సరికాదు అన్నారు. గోవులకు మేము రక్షణ కల్పించుకున్న గోశాల నిర్వహణలో ఎలాంటి అలసత్వం వహించిన, గోవులను ఎరగా చూపి ఎలాంటి వ్యాపారాలు చేసినట్లు సాక్షధరలను చూపిస్తే దానికి పూర్తి బాధ్యత వహిస్తామని వారు పేర్కొన్నారు. లేనియెడల ఆరోపణ చేసిన వ్యక్తి బహిరంగ చర్చకు సిద్ధం కావాలని వారు సవాల్ విసిరారు. గోవులకు దాన కూడా సహాయం చేయలేని వ్యక్తి పగటివేషగాడిలాగా ఊరు కోక్క మాట మాట్లాడుకుంటూ, "కన్నతల్లికి అన్నం పెట్టలేని వాడు పిన్నతల్లికి బంగారు గాజులు చెపిస్తాను అన్న చందంగా "మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు. మాపై చేసిన ఆరోపణలు రుజువు చేస్తే మేము ఏ శిక్ష కైనా సిద్ధం అన్నారు లేని ఎడల ఆరోపణ చేసిన వ్యక్తి దేనికి నిలబడతాడు చెప్పాలని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తే కమిటీ సభ్యులు కానీ స్థానిక పట్టణ ప్రజలు గాని ఉపేక్షించారని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గోశాల ట్రెజరర్ మచ్చ సురేష్,నిర్వహణ కమిటీ సభ్యులు చలువాది సత్యనారాయణ తదిరులు పాల్గోన్నారు.